


RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

ద్వి భాషా దినపత్రిక

ROYAL JOURNLISAM

గుంటూరు, సంపుటి : 02 సంచిక : 62 | ఆదివారం 30 - 3 - 2025 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00

GUNTUR VOL-02 ISSUE - 62 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 30 SUNDAY MARCH 2025 PAGES : 8 Rs :2-00

## టీడీపీని లేకుండా చేయాలనుకున్న వారు కాలగర్భంలో కలిసిపోయారు: చంద్రబాబు



అమరావతి: మార్చి 29) తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భం గా పార్టీ జాతీయ అధినేత, ఏపీ ముఖ్య మంత్రి చంద్రబాబు టీడీపీ శ్రేణులకు ప్రత్యేక సందేశం వెలువరించారు. మంగళగిరి లోని టీడీపీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో జరిగిన వేడుకలకు చంద్రబాబు హాజరయ్యారు. చంద్రబాబు, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, కేంద్ర సహాయమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర హెూంమంత్రి అనిత, ఇతర నేతలు పార్టీ జెండాను ఎగురవేసి, ఎన్టీఆర్ విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా చంద్రబాబు ప్రసంగిస్తూ... ఒక మహనీయుడి విజన్ కు ప్రతిరూపమే తెలుగుదేశం పార్టీ అని అభివర్ణించారు. ఒక ఆదర్శం కోసం పుట్టిన పార్టీ టీడీపీ... పార్టీ పెట్టిన 9 నెలలకే అధికారం దక్కించుకున్న ఏకైక పార్టీ టీడీపీ అని పేర్కొన్నారు. అనేక విప్లవాత్మక పథకాలతో పేదల సంక్షేమానికి నాంది పలికిన మహానుభావుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. అటువంటి చారిత్రాత్మక పార్టీకి మనందరం వారసులం... నేను టీమ్ లీడర్ ను మాత్రమే అని చంద్రబాబు స్పష్టం చేశారు.తెలుగుదేశం పార్టీని లేకుండా చేయాలని చాలామంది చాలా ప్రయత్నాలు చేశారని, అలాంటి వాళ్లందరూ కాలగర్భంలో కలిసిపోయారని వ్యాఖ్యానించారు. ఎవరెన్ని ప్రయత్నాలు చేసినా... టీడీపీని ఏమీ చేయలేకపోయారని, పార్టీ పెట్టిన ముహూర్త బలం అటువంటిది అని అన్నారు. చరిత్రలో టీడీపీ నాటి స్వర్ణయుగం అనే రోజులు శాశ్వతంగా వస్తాయని పేర్కొన్నారు. అప్పుడు ఇప్పుడు ఎప్పుడూ పార్టీనే ప్రాణంగా బతికే పసుపు సైన్యానికి మనస్ఫూర్తిగా పాదాభివందనం చేస్తున్నానని చంద్రబాబు ఉద్వేగభరితంగా ప్రసంగించారు. “2024 ఎన్నికలు ఒక చరిత్రను సృష్టించాయి. విధ్వంసానికి గురైన రాష్ట్రాన్ని నిలబెట్టాలన్న ఆలోచనతో కూటమిగా ఏర్పడ్డాం. ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కలిసి అఖండ విజయాన్ని సాధించాం. 93 శాతం స్ట్రయిక్ రేట్ తో అద్భుత విజయం నమోదు చేశాం. ఎన్నో ఆటుపోట్లు, సవాళ్లు ఎదురైనా కార్యకర్తలు ధైర్యాన్ని వీడలేదు. నేతలను, పార్టీని ఆర్థికంగా దెబ్బతీసి కుంగదీయాలని ఎన్నో కుట్రలు పన్నారు. ఆస్తులు విధ్వంసం చేసినా ఎవరికీ భయపడలేదు. ప్రతి కార్యకర్త త్యాగాన్ని గుర్తుంచుకుంటాం. కార్యకర్తలు హుషారుగా ఉంటే తెలుగుదేశం పార్టీకి ఓటమి అనేదే ఉండదు” అని చంద్రబాబు పేర్కొన్నారు.

## ప్రొఫెసర్ అల్లం శ్రీనివాసరావుకు శుభాభినందనలు: మంత్రి నారా లోకేశ్

అమరావతి: ప్రపంచ ప్రఖ్యాత స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీ ప్రపంచంలోని అగ్రశ్రేణి శాస్త్రవేత్తల జాబితాను విడుదల చేసింది. అందులో ఏపీకి చెందిన ఫిజిక్స్ ప్రొఫెసర్ అల్లం శ్రీనివాసరావుకు స్థానం లభించింది. దీనిపై ఏపీ విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ స్పందించారు. ప్రఖ్యాత స్టాన్ ఫోర్డ్ వర్సిటీ అగ్రశ్రేణి శాస్త్రవేత్తల జాబితాలో స్థానం సంపాదించిన ప్రొఫెసర్ అల్లం శ్రీనివాసరావును అభినందిస్తున్నట్టు తెలిపారు. ప్రకాశం జిల్లాకు చెందిన అల్లం శ్రీనివాసరావు భౌతికశాస్త్రంలో అంచెలంచెలుగా ఎదిగి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందడం గర్వకారణమని లోకేశ్ కొనియాడారు. పేద కుటుంబంలో జన్మించినప్పటికీ, పట్టుదలతో ఉన్నత విద్యను అభ్యసించి, ప్రపంచస్థాయి శాస్త్రవేత్తగా ఎదగడం స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. 250కి పైగా పరిశోధనా పత్రాలను సమర్పిం చడంతో పాటు అనేక ఆవిష్కరణలు చేసిన శ్రీనివాసరావు కృషిని ప్రశంసించారు.విక్రమ



సింహపురి విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్‌గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతూ, ఆంధ్రప్రదేశ్ అభివృ ద్ధికి శ్రీనివాసరావు తన విజ్ఞానాన్ని, నైపుణ్యాన్ని ఉప యోగిం చాలని మంత్రి లోకేశ్ ఆకాంక్షించారు. ఆయన మరిన్ని విజయాలుసాధించాలనికోరుకుంటున్నట్టు తెలిపారు.

## టీడీపీతోనే బడుగులకు రాజ్యాధికారం: రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

**పెనుకొండ,:** టీడీపీ వల్లే బడుగులకు రాజ్యాధికారం సాధ్యమైందని, సూర్య చంద్రులు ఉన్నంత వరకు ప్రజల గుండెల్లో అన్న ఎన్టీఆర్ జీవించే ఉంటారని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టం చేశారు. కష్టపడే ప్రతి కార్యకర్తకూ పార్టీ ప్రాధాన్యమిస్తోందన్నారు. దేశంలోనే తొలిసారి కార్యకర్తలకు జీవిత బీమా కల్పించిన పార్టీ కూడా టీడీపీయేనని స్పష్టంచేశారు. 43వ టీడీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పెనుకొండలో మంత్రి సవిత నేతృత్వంలో శనివారం ఘనంగా నిర్వహించారు. తొలుత పార్టీ కార్యాలయంలో పసుపు జెండాను మంత్రి ఆవిష్కరించి, ఎన్టీఆర్ విగ్రహానికి ఘన నివాళులర్పించారు. అనంతరం నిర్వహించిన సభలో మంత్రి సవిత మాట్లాడారు. సూర్య చంద్రులు ఉన్నంత వరకూ అన్న ఎన్టీఆర్ జీవించే ఉంటారన్నారు. టీడీపీ స్థాపనతోనే బడుగు, బలహీన వర్గాలకు గుర్తింపు లభించిందన్నారు. అన్న ఎన్టీఆర్ ప్రోత్సాహంతో బడుగులు రాజ్యాధికారంలో భాగస్వామ్యమయ్యారన్నారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో పాలన సాగిస్తున్న సీఎం చంద్రబాబునాయుడు టీడీపీని మరింత పటిష్ట పరిచారన్నారు. ఒకవైపు పార్టీ అభివృద్ధికి ప్రాధాన్యమిస్తూ, అభివృద్ధిపథంలో దేశంలోనే రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలబెట్టేలా నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. మంత్రి నారా లోకేశ్ కృషితో టీడీపీ కార్యకర్తలకు ప్రాధాన్యం లభిస్తోందన్నారు. ప్రమాదవశాత్తు మరణించిన కార్యకర్తకు రూ.5 లక్షల జీవిత బీమా అందేలా మంత్రి నారా లోకేశ్ చర్యలు



తీసుకున్నారన్నారు. పేద కార్యకర్తలు అనారోగ్యానికి గురైతే వారికి అండగా ఉంటున్నారన్నారు. కార్యకర్తల బిడ్డల చదువుకు, వివాహాలకు సైతం మంత్ర లోకేశ్ భరోసా ఇస్తున్నారన్నారు. కోటీ 2 లక్షల మంది కార్యకర్తలు సభ్యత్వ నమోదు చేసుకుని, దేశంలోనే అతిపెద్ద రాజకీయ కుటుంబంగా టీడీపీ ఆవిర్భవించిందన్నారు.

**కేసుల నుంచి టీడీపీ క్యాడర్ కు విముక్తి:** గత జగన్ ప్రభుత్వం తప్పుడు కేసులను అనేక మంది టీడీపీ నాయకులపై బనాయించిందని మంత్రి సవిత తెలిపారు. తప్పుడు కేసుల నుంచి టీడీపీ నాయకులు, కార్యకర్తలకు విముక్తి కల్పించడానికి సీఎం చంద్రబాబునాయుడు నిర్ణయించారన్నారు. తప్పుడు కేసులు బనాయించబడిన వారు తమ పేర్లు ఇస్తే, సీఎం చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళతానన్నారు. నీరు-చెట్టు బిల్లులు సైతం త్వరలో మంజూరు చేస్తామని మంత్రి సవిత కార్యకర్తలకు, నాయకులకు భరోసా ఇచ్చారు.

**నాకు గ్రూపుల్లేవ్...:** పెనుకొండ నియోజక వర్గంలో 85వేల మందికి పైగా టీడీపీ సభ్యత్వాలు నమోదయ్యాయని, రాబోయే ఎన్నికల్లో పార్టీ విజయానికి ఢోకా లేదని మంత్రి సవిత ధీమా వ్యక్తంచేశారు. పార్టీ కార్యకర్తలకు, నాయకులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటున్నట్లు వెల్లడించారు. ఏ సమస్య ఉన్నా తనను నేరుగా సంప్రదించొచ్చునన్నారు. తనకు గ్రూపుల్లేవని, పార్టీ అభివృద్ధే తన ధ్యేయమని మంత్రి సవిత స్పష్టంచేశారు.

**పట్టణంలో ఆకట్టుకున్న భారీ ర్యాలీ:** అంతకుముందు టీడీపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంత్రి సవిత నేతృత్వంలో పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. పార్టీ కార్యాలయం నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ ఎన్టీఆర్ సర్కిల్ వరకు సాగింది. అక్కడున్న ఎన్టీఆర్ విగ్రహానికి మంత్రి సవిత పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం స్థానిక ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో సీనియర్ నాయకులను, కార్యకర్తలను మంత్రి సవిత ఘనంగా సత్కరించారు. కేక్ కట్ చేసి, నాయకులకు, కార్యకర్తలకు తినిపించారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యాకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మావోయిస్టులకు భారీ షాక్.. ఈసారి 16 మంది

న్యూఢిల్లీ : ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో మరోసారి మావోయిస్టులకు భారీ ఎదురుదెబ్బ తగిలింది. సుకుమా జిల్లాలో భద్రతా బలగాలకు, మావోయిస్టులకు మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో 16 మంది మావోయిస్టులు మృతి చెందారు. మరోవైపు, ఇద్దరు జవాన్లు గాయపడ్డారు. కాగా, ఘటనా స్థలంలో భారీగా ఆయుధాలు స్వాధీనం చేసుకున్నాయి భద్రతా బలగాలు.సుకుమా జిల్లాలోని గోగుండా కొండపై మావోయిస్టుల కదలికలు ఉన్నాయన్న సమాచారంతో శుక్రవారం పోలీసులు కూంబింగ్ నిర్వహించారు. శనివారం ఉదయం కూడా సెర్చ్ ఆపరేషన్ కొనసాగింది. ఈ క్రమంలో కెర్లపాల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో మావోయిస్టులు కాల్పులకు దిగారు. దీంతో ఎదురుకాల్పులు జరిపిన పోలీసులు 16 మంది మావోయిస్టులను హతమార్చారు.డిస్ట్రిక్ట్ రిజర్వ్‌గార్డ్ (%ణ=+%), సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (%జ=ూఖీ%) బలగాలు ఈ ఆపరేషన్‌లో పాల్గొన్నట్లు అధికారులు



తెలిపారు. ప్రస్తుతం ఇరువర్గాల మధ్య కాల్పులు కొనసాగుతున్నట్లు బస్తర్ రేంజ్ ఐజీ సుందర్?రాజ్ తెలిపారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని తెలిపారు.ఎదురుకాల్పులు జరిగిన స్థలం నుంచి 16 మృతదేహాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. భారీ మొత్తంలో ఆయుధాలను స్వాధీనం చేసుకున్నట్లు ఐజీ సుందర్?రాజ్ తెలిపారు. ఘటనాస్థలంలో ఏకే-47 రైఫిల్, సెల్ఫ్-లోడింగ్ రైఫిల్, ఇన్సాస్ రైఫిల్, పాయింట్ 303 రైఫిల్, రాకెట్ లాంచర్, బారెల్ గ్రెనేడ్ లాంచర్, పేలుడు పదార్థాలతో పాటు భారీగా ఆయుధాలను స్వాధీనం చేసుకున్నట్లు ఐజీ వెల్లడించారు.సుకుమా జిల్లాలో జరిగిన ఆపరేషన్‌లో భద్రతా దళాలు 16 మంది నక్సలైట్లను మట్టుబెట్టాయని కేంద్ర హెూంమంత్రి అమిత్ షా ఎక్స్ వేదికగా వెల్లడించారు. ఆయుధాలు మార్పును తీసుకురాలేవని, కేవలం శాంతి, అభివృద్ధితోనే మార్పు సాధ్యమని కేంద్రమంత్రి హితవు పలికారు. ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశంలో 2026 మార్చి 31 నాటికి నక్సలిజాన్ని నిర్మూలించాలని నిశ్చయించుకున్నట్టు కేంద్ర హెూంమంత్రి అమిత్ షా పునరుద్ఘాటించారు. కాగా, గత మూడు నెలల్లో జరిగిన ఎదురుకాల్పుల్లో 130 మందికిపైగా మావోయిస్టులు మృతి చెందారు.

## తెలుగు ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపిన ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్



అమరావతి: తెలుగు సంవత్సరాది ఉగాది. ఈ సందర్భంగా తెలుగు ప్రజలకు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ శుభాకాంక్షలు తెలియజేశారు. మన ముంగిళ్లకు వచ్చిన ఉగాది తెలుగువారి వారసత్వపు పండుగ అని అభివర్ణించారు. పండుగలు, ఆచార వ్యవహారాలు, సంస్కృతి సంప్రదాయాలు, కళలు... జాతిని సజీవంగా నిలుపుతాయని తెలిపారు. ఉగాది పండుగ ఈసారి విశ్వావసు అనే గంధర్వుడి పేరిట వచ్చిందని, ఈ ఉగాది పండుగకు తెలుగు ప్రజలందరికీ హృదయపూర్వకంగా శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని పవన్ కల్యాణ్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. “జీవితం కష్టసుఖాల సమ్మేళనం. మన ఉగాది పచ్చడిని అందుకు నిదర్శనంగా భావిస్తాం. గత ప్రభుత్వ పాలన కష్టాలమయం కాగా, ఇప్పుడు ప్రజలకు సుఖాలను అందించే మంచి పాలన ఏపీలో ప్రజల ముంగిటనకు వచ్చింది. చైత్రమాసపు శోభతో వసంతాన్ని మోసుకువచ్చిన శ్రీ విశ్వావసు నామ ఉగాది తెలుగు లోగిళ్లను సిరిసంపదలతో పచ్చగా ఉంచాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాను” అని పవన్ కల్యాణ్ వివరించారు.

## పోలీసు కస్టడీకి వల్లభనేని వంశీ

అమరావతి: గన్నవరం కోర్టు శుక్రవారం నాడు వంశీని ఒకరోజు పోలీస్ కస్టడీకి అనుమతికృష్ణా జిల్లా పరిధిలోని ఆత్కూరు భూకబ్జా కేసులో వైసీపీ నేత, గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీని పోలీసులు ఒకరోజు కస్టడీకి తీసుకున్నారు. వైద్య పరీక్షల అనంతరం ఆయన్ను కంకిపాడు పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ కేసుకు సంబంధించి వంశీని పోలీసులు ప్రశ్నిస్తున్నారు. కాగా, గన్నవరం కోర్టు శుక్రవారం నాడు వంశీని ఒకరోజు పోలీస్ కస్టడీకి అనుమతి ఇచ్చిన విషయం తెలిసిందే. ఆత్కూరు పీఎస్ పరిధిలో ఓ భూ వివాదానికి సంబంధించి శ్రీధర్‌రెడ్డి అనే వ్యక్తి ఫిర్యాదు మేరకు ఉంగుటూరు పోలీసులు వంశీపై కేసు నమోదు చేశారు. ఇక గన్నవరం టీడీపీ ఆఫీస్‌పై దాడి కేసులో వంశీ ప్రస్తుతం విజయవాడ జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నారు.

## కోస్తాంధ్ర, రాయలసీమ జిల్లాల్లో భానుడి ఉగ్రరూపం... ఐఎండీ అప్ డేట్

అమరావతి: ఏపీలో మార్చి చివరి నాటికే పగటి ఉష్ణోగ్రతలు మండిపోతున్నాయి. పలు జిల్లాల్లో భానుడు నిప్పులు చెరుగుతున్నాడు. కోస్తాంధ్ర, రాయలసీమ జిల్లాల్లో సగటున 40 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదువుతున్నాయి. ఏపీలో సాధారణం కంటే 4 డిగ్రీల వరకు అధికంగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయని భారత వాతావరణ సంస్థ (ఐఎండీ) వెల్లడించింది. ఏపీలోని 150కి పైగా మండలాల్లో ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలు దాటాయని ఐఎండీ తెలిపింది. హీట్ వేవ్స్ కారణంగా రాష్ట్రంలోని చాలా ప్రాంతాల్లో వడగాడ్పుల ప్రభావం ఉంటుందని వివరించింది. కొమరోలు, నంద్యాల, కమలాపురంలో అత్యధికంగా 42.5 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైనట్టు తెలిపింది. ఎస్.కోట, అనకాపల్లి, అన్నమయ్య జిల్లా రుద్రవరంలో 42 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైనట్టువెల్ల



డించింది. కోస్గి, మిళియాపుట్టు, తాడిమర్రి, సబ్బవరం, వీరఘట్టంలో 41 డిగ్రీల మేర ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని పేర్కొంది. గుంతకల్లు, గోపాలపురం, తిరుపతి, నెల్లూరు, చిత్తూరు, మచిలీపట్నం, నరసరావుపేట, ఏలూరులో 40 డిగ్రీల వేడిమి నమోదైనట్టు ఐఎండీ వివరించింది.

# సహకార సంఘాల కంప్యూటరీకరణ వేగవంతం చేయాలి

## బాపట్ల జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి



:రాయల్ జర్నలిజంబాపట్ల ,మార్చి 29 : సహకార సంఘాల కంప్యూటరీకరణ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు.ఉమ్మడి జిల్లాలలోని సహకార సంఘాల వివరాలను కంప్యూటరీకరణ చేయుటలో అధికారుల అలసత్వంపై జిల్లా కలెక్టర్ అసహనం వ్యక్తి పరిచారు. కంప్యూటరీకరణ ఆలస్యమునకు గల కారణాలపై అధికారులతో ఆయన ఆరా తీశారు. గుంటూరు జిల్లా పరిధిలోని 44 సహకార సంఘాలలో 32 సంఘాల వివరాలను కంప్యూటరీకరణ చేయడమైనది అధికారులు జిల్లా కలెక్టర్ కు వివరించారు. మిగిలిన 12 లో 8 వివరాలను వెంటనే పూర్తి చేయుటకు చర్యలు తీసుకుంటామని గుంటూరు జిల్లా డిసిసిఎం జిల్లా కలెక్టర్ కు వివరించారు. ప్రకాశం జిల్లాలోని 68 సహకార సంఘాలలో 36 కంప్యూటరీకరణ చేయడమైనదని, మిగిలిన 32లో 22 సంఘాల వివరాలను 2 రోజుల్లో పూర్తి చేస్తామని ప్రకాశం జిల్లా సీఈవో జిల్లా కలెక్టర్ కు వివరించారు. గుంటూరు జిల్లాలో 4, ప్రకాశం జిల్లాలో 6 సంఘాల వివరాలు కంప్యూటరీకరించుటలో వచ్చే సమస్యలను పరిష్కరించవలసిందిగా పై అధికారులకు తెలియజేయడమైనదని, వారి నుండి పరిష్కార మార్గం తెలిపిన వెంటనే మొత్తం వివరాలను కంప్యూటరీకరుణ చేయుటకు చర్యలు తీసుకుంటామని ప్రకాశం, గుంటూరు జిల్లాల సీఈవోలు కలెక్టర్ కు తెలిపారు.వివరాలను కంప్యూటరీకరణ చేయుటకు వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, జిల్లా కో-ఆపరేటివ్ అధికారి సిహెచ్ సాంసన్,జిల్లా కో-ఆపరేటివ్ ఆడిట్ అధికారి కె.యలమందరావు, గుంటూరు, ప్రకాశం జిల్లా సీఈవోలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఉగాది శుభాకాంక్షలు తెలియజేసిన జిల్లా ఎస్పీ తుషార్ డూడి

:రాయల్ జర్నలిజంబాపట్ల ,మార్చి 29 :బాపట్ల జిల్లా ప్రజలకు మీడియా మిత్రులకు జిల్లా పోలీస్ లకు జిల్లా ఎస్పీ తుషార్ డూడి శ్రీ విశ్వావసు నామ సంవత్సరం ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఉగాది శుభాకాంక్షలు తెలుపుతూ శనివారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం నుండి జిల్లా ఎస్పీ పత్రికా ప్రకటన విడుదల చేశారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఉభయ తెలుగు రాష్ట్రాలలో ఉగాది పండుగకు ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు. హిందూ చంద్రమాన క్యాలెండర్ ప్రకారం తెలుగు నూతన సంవత్సరం ఉగాది పండుగతోనే ఆరంభం అవుతుందన్నారు. ఉగాది పేరులోనే ఏడాది ప్రారంభమనే అర్థం ఉందని తెలిపారు. తీపి, పులుపు, చేదు, వగరు, ఉప్పు, కారం వంటి షడ్రుచులతో కలగలసిన ఉగాది పచ్చడి లాగే పోలీసు ఉద్యోగి జీవితంలో కూడా పని ఒత్తిడి, కుటుంబ సమస్యలు, ఆరోగ్య సమస్యలు, ఉద్యోగ సమస్యలు ఉంటాయని వాటిని ధైర్యంగా సమయస్ఫూర్తితో అధిగమించినప్పుడే ఆనందాలు, సుఖ సంతోషాలు దరిచేరతాయన్నారు. ఈ శ్రీ విశ్వావసు నామ సంవత్సరం ప్రతి ఒక్కరి జీవితంలో మధురానుభూతులు నింపుతూ సుఖసంతోషాలు తీసుకురావాలని జిల్లా ఎస్పీ ఆకాంక్షించారు.



# సీఎం సహాయ నిధి పేదలకు అభయహస్తం

:రాయల్ జర్నలిజంబాపట్ల ,మార్చి 29 :అనారోగ్యంతో బాధపడుతూ కార్పొరేట్ స్థాయిలో వైద్యం పొందలేని బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తుందని బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ అన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా అర్హులైన పేదలకు వైద్య ఖర్చుల సహాయార్థం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంక్షేమ నిధి సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి వచ్చిన సీఎంఆర్ఎఫ్ చెక్కులను శనివా రం బాపట్ల పట్టణ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు ను బాధితులకు అంద జేశారు .ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడు తూ గత 5 ఏళ్లలో వైసీపీ ప్రభుత్వం ఆరోగ్య శ్రీ వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేసింది.సకాలంలో సీఎంఆ ర్ఎఫ్ చెక్కులు, ఎల్వోసీలు అందిం చకుండా...పేదల ప్రాణాలతో చెలగాటం ఆడింది. కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే



ఓవైపు ప్రభుత్వ వైద్య వ్యవస్థను బలోపేతం చేస్తూనే, వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న పేద కుటుంబాలకు వైద్యఖర్చు లు భారం కాకుండా సకాలంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు, ఎల్వోసీ లు అందజేస్తు వారి ఆరోగ్యానికి బాసటగా నిలుస్తుందని.మెరుగైన సమాజాన్ని అందించాలనే ఆలోచన విధానంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పనిచేస్తు న్నారని, ఆయన సేవలు రాష్టానికి ఎంతో ఉపయోగ పడుతున్నాయి అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహ కార్యదర్శి తాతా జయప్రకాశ్ నారాయణ, బాపట్ల మండల పార్టీ అధ్యక్షులు ముక్కా మల సాంబశివరావు, నియోజకవర్గ పరిశీలకులు బొంతు శివ సామి రెడ్డి, బాపట్ల పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పల్లె నిద్ర కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి



:రాయల్ జర్నలిజంబాపట్ల ,మార్చి 29 : ప్రజల చెంతకు వెళ్లి వారి సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కరానికి చర్యలు తీసుకోవడంతో పాటు ప్రస్తుత సమాజంలో జరుగుతున్న సైబర్ నేరాలు, రోడ్డు భద్రత నియమాలు, హెల్మెట్, సీట్‌బెల్ట్‌ను ధరించడం వలన కలిగే రక్షణ తదితర పలు విషయాల గురించి ప్రజలకు అవగాహన కల్పించి వారిలో చైతన్యం తీసుకు వచ్చే ఉద్దేశంతో జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ "పల్లె నిద్ర" కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగే "పల్లె నిద్ర" కార్యక్రమంలో ఎస్.ఐ ఆపై స్థాయి అధికారులు పాల్గొంటారు. ఈ కార్యక్రమం జిల్లాలో ప్రతి శుక్రవారం రాత్రి నిర్వహించడం జరుగుతుంది. అందులో భాగంగా ఎస్పీ ఆదేశాలతో శుక్రవారం రాత్రి జిల్లా పోలీస్ అధికారులు వారి పరిధిలోని గ్రామాలలో పల్లె నిద్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. బాపట్ల మండలంలోని టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో వున్న దేవుడు మాన్యం లో బాపట్ల డిఎస్పి రామాంజనేయులు, సిఐ రాంబాబు, బాపట్ల రూరల్ స్టేషన్ పరిధిలో బర్తిపూడి గ్రామంలో రూరల్ సిఐ శ్రీనివాసరావు వెదుళ్ళపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని వృక్ష నగర్ లో ఎస్.ఐ భార్గరాజ్ లు పల్లె నిద్ర కార్యక్రమంలో పాల్గొన్నారు. జిల్లాలోని ఇతర పోలీస్ స్టేషన్ ల పరిధిలలో సంబంధిత పోలీస్ అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. స్థానిక ప్రజలతో మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలోని పరిస్థితులు, అసాంఘిక కార్యకలాపాల గురించిన సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు. నూతన చట్టాలు, సైబర్ నేరాలు, రోడ్డు భద్రత నియమాలు, శక్తీ యాప్ మహిళలకు ఏవిధంగా అండగా ఉంటుంది తదితర విషయాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా పోలీస్ అధికారులు నిర్వహిస్తున్న "పల్లె నిద్ర" కార్యక్రమాన్ని స్థానిక ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామాల పరిధిలో ఎటువంటి శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా పోలీస్ శాఖ చర్యలు తీసుకునేందుకు గ్రామంలో ఏవైనా సమస్యలు ఉంటే పోలీస్ అధికారుల దృష్టికి తీసుకొని రావాలన్నారు. ఆ సమస్యల పరిష్కారానికి వేగవంతంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అసాంఘిక కార్యకలాపాల గురించిన సమాచారాన్ని, చెడు నడత కలిగిన వ్యక్తులు, కొత్త వ్యక్తుల యొక్క కదలికలను గురించిన వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ కు (లేదా) టోల్ ఫ్రీ నెంబర్ లు 100/112 లకు కాల్ చేసి సమాచారం అందించాలన్నారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని జిల్లా ఎస్పీ తెలిపారు.

# రైతులు భూసార పరీక్షలు క్రమం తప్పకుండా చేయించాలి

:రాయల్ జర్నలిజంబాపట్ల ,మార్చి 29 : రైతులు భూసార పరీక్షలను క్రమం తప్పకుండా చేయించాలని తద్వారా భూమి సాంద్రతను, పంట దిగుబడిని పెంచుకునే సామర్థ్యాన్ని కలిగించుకునే అవకాశాలను మెరుగుపరు చుకోవచ్చని బాపట్ల వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ పి. ప్రసూన రాణి అన్నారు. వ్యవసాయ కళాశాలలో ఐ సి ఏ ఆర్ ఎస్ సి సబ్ ప్లాన్ లో భాగంగా మృతిక శాస్త్ర విభాగం నిర్వహించిన నేలల ఆరోగ్యం, పునర్జీవం, భూసార ఆవశ్యకతలపై నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆమె రైతులకు భూసార సమస్యలపై అనేకమైన మెళకువలను తెలియజేశారు. జీవన ఎరువుల ఉపయోగాల గురించి వివరించారు. భూమిలో పోషక యాజమాన్యం మరియు పచ్చిరొట్ట పైరుల ఆవశ్యకత గురించి డాక్టర్ ఏ.జే.సువర్ణ లత వివరించగా విభాగాధిపతి డాక్టర్ ఎం. లత మట్టి నమూనా సేకరణ విధానాలను వివరించారు. డాక్టర్ కే. హేమ డాక్టర్ పి. మోహనరావు డాక్టర్ కె.నాన్సీ జాస్మిన్ రైతులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమాన్ని డాక్టర్ ఏ. జె. సువర్ణ లత మరియు ఏ.ఈ.ఎల్.పి.విద్యార్థులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జమ్ములపాలెం, రేటూరు అప్పాపురం, కంకటపాలెం మరియు బాపట్ల నుంచి అనేకమంది రైతులు పాల్గొన్నారు.

# సూర్యలంకలో ఇద్దరి ప్రాణాలు కాపాడిన గజ ఈతగాళ్లు



:రాయల్ జర్నలిజంబాపట్ల ,మార్చి 29 : బాపట్ల సూర్యలంక సముద్ర తీరంలో స్నానాలు ఆచరిస్తూ అలల తాకిడికి సముద్రంలోకి కొట్టుకుపోతున్న చిన్నా , శ్రీను అను ఇద్దరి ప్రాణాలను శనివారం సూర్యలంక అవుట్ పోస్ట్ లో విధులు నిర్వహించే పోలీస్ సిబ్బంది, గజ ఈతగాళ్ళు వారి ప్రాణాలకు తెగించి కాపాడారు. వివరాలలోకి వెళితే నల్గొండ జిల్లా దేవరకొండ లో నివాసం వుండే ఖేతవత్ చిన్నా, నుల్సావత్ శ్రీను, వీరి బంధువులు ముత్యాలమ్మ పండుగ సందర్భంగా 120 మంది సూర్యలంక సముద్ర తీరానికి వచ్చి మునుగుతుండగా ఒక్కసారిగా వచ్చిన పెద్ద అలల తాకిడికి వారు ఇరువురు సముద్రంలోకి కొట్టుకుపోతుండడంతో సూర్యలంక ఔట్ పోస్ట్ పోలీస్ సిబ్బంది, గజ ఈతగాళ్లు వెంటనే తమ ప్రాణాలు సైతం లెక్కచేయకుండా సముద్రంలోకి వెళ్లి వారి ప్రాణాలు కాపాడి ఒడ్డుకు తీసుకొచ్చినారు. సూర్యలంక మెరైన్ పోలీస్ స్టేషన్ ఎస్సై శ్రీనివాసరావు, కానిస్టేబుల్ పోతురాజు ,కానిస్టేబుల్స్ నాగార్జున, నాగరాజు, వెంకట నారాయణ, గజ ఈతగాళ్లు సంగాని ప్రసాద్, కొక్కిలిగడ్డ మీరా, గోపి,రావయ్యా, చెన్నాయా, కార్తీక్ వారి ప్రాణాలకు సైతం తెగించి వారిని కాపాడారు.

# బాపట్ల ఎడ్యూకేషనల్ సొసైటీ విద్యాలయ భవనములకు నోటీసులు



:రాయల్ జర్నలిజంబాపట్ల ,మార్చి 29 : బాపట్ల పురపాలక సంఘమునకు 2024-2025 ఆర్థిక సంవత్సరము వరకు బాపట్ల ఎడ్యూకేషనల్ సొసైటీ, బాపట్ల వారు వారి యొక్క విధ్యాలయ భవనముల (ఆర్ట్స్ కాలేజి, బాపట్ల పబ్లిక్ స్కూల్, బాపట్ల ఉమెన్సు ఇంజనీరింగ్ కాలేజి, ఫార్మసి కాలేజి, పాలిటెక్నిక్ కాలేజి) తాలుకు చెల్లించవలసిన 17 అసెస్మెంట్లకు కలిపి ఆస్థి పన్ను బకాయి క్రింద రూ?1,05,23,942/-లు బాపట్ల పురపాలక సంఘమునకు చెల్లించవలసియున్నది. ఇందు విషయమై పలుమార్లు సంప్రదించి వారికి గల అనుమానములను ప్రభుత్వ ఉత్తర్వులు ఆధారముగా వ్రాతపూర్వకముగా నివృత్తి చేసియున్నాము. అయినప్పటికినీ చెల్లించియుం డనందున మూడు రోజులలో చెల్లించవలసినదిగా తెలియజేయుచూ, అట్లు చేయని యెడల ఆ యా ప్రాంతములలో గల వస్తు సామాగ్రిని మరియు ఇతరత్రా వాటిని జప్తు చేస్తామని తెలియజేస్తూ నోటీసులు సంబంధిత అనుభవదారునకు జారీచేయడమైనది. పై జారీచేసిన నోటీసు ప్రకారం చెల్లించని యెడల సదరు భవనములను జప్తు చేయబడునని తెలియజేయడమైనది.

# "ఎన్టీఆర్"కి భారత రత్న ఇవ్వాలి...

## - దేశం గర్వించదగ్గ వ్యక్తి "ఎన్టీఆర్"
## - ఎన్టీఆర్ బాటలో చంద్రబాబు,లోకేష్ కో ఆర్డినేటర్, మాజీ ఎమ్మెల్యే "పిల్లి"

కాకినాడ రూరల్ (:రాయల్ జర్నలిజం)మార్చి , 29 :నటసార్వభౌమ, దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావుకు భారత రత్న ఇవ్వాలని కో ఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణ మూర్తి, మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మి దంపతులు కోరారు. కో ఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణ మూర్తి ఆధ్వర్యంలో నియోజక వర్గంలోని కాకినాడ రూరల్, కరప మండలాల్లోని పలు గ్రామాల్లో టిడిపి శ్రేణులు తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు వేడుకలు నిర్వహించారు. అచ్చంపేట జంక్షన్ సమీపంలోని పార్లమెంట్ సభ్యులు సానా సతీష్ క్యాంప్ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ 43 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఎంపీ సానా సతీష్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మేకా లక్ష్మణ రావు అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి కాకినాడ రూరల్ నియోజక వర్గ కో ఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణ మూర్తి, మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మి దంపతులు ముఖ్య అతిథులుగా హాజరై జెండా ఆవిష్కరణ చేసి ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.అనంతరం ఎన్టీఆర్ జీవిత ప్రస్థానం కి సంబంధించిన వీడియోను ఆవిష్కరించా రు.




అనంతరం కేకు కటింగ్ నిర్వహించి పంచిపెట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఎన్టీఆర్ కు భారత రత్న తెలుగుప్రజల ఆకాంక్ష అని దానిని గౌరవించి నెరవేర్చాలని కేంద్రప్రభుత్వాన్ని కోరారు.సాధారణ వ్యవసాయ కుటుంబ నేపథ్యం నుంచి వచ్చిన ఎన్టీఆర్ దేశం గర్వించదగ్గ వ్యక్తిగా ఎదిగారని పేర్కొన్నారు. మద్రాసు ప్రెసిడెన్సీలో ప్రభుత్వ ఉద్యోగిగా ఎన్టీఆర్ పని చేశారని 300 వందల సినిమాల్లో నటించి..తెలుగు చిత్ర పరిశ్రమలో తిరుగులేని రారాజుగా గుర్తింపు పొందారని, దక్షిణ భారతదేశ చలన చిత్ర పరిశ్రమలో ప్రశంసలు పొందారని అన్నారు.పేదలు, రైతులు, మహిళలు, చేతివృత్తుల, బలహీన వర్గాల అభ్యన్నతికి ఎన్టీఆర్ ఎంతో కృషి చేశారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా రూ.1 కి కిలో బియ్యం వంటి సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి విజయవంతంగా అమలు చేశారని గుర్తు చేశారు. జాతీయ స్థాయిలో, నేషనల్ ఫ్రంట్ ఏర్పాటులో ఎన్టీఆర్ చాలా ముఖ్యమైన పాత్ర పోషించారని పేర్కొన్నారు. ఎన్టీఆర్ అనేది ఒక పేరు కాదు.. ప్రభంజనం. తెలుగుజాతి ఆత్మగౌరవం, సామాజిక న్యాయం, ప్రజాసంక్షేమం అనే సిద్ధాంతాలపై తెలుగుదేశం పార్టీ నిర్మితమైందని.. సమాజమే దేవాలయం- ప్రజలే దేవుళ్లని ఎన్టీఆర్ నినదించారన్నారు.ఎన్టీఆర్ బాటలోనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,లోకేష్ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకోసం, ప్రజల కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారని కొనియాడారు.ప్రజల కోసం ఎంతో చేసిన ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. తోట నవీన్, బున్ని, బోళ్లకృష్ణ మోహన్,దాయన రాంప్రసాద్ ,నరుకుర్తి వెంకటేశ్వరరావు, కాళ్ళ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఐవి సేవలు ఏపి ప్రజాస్వామ్య ప్రగతికి ఆదర్శప్రాయం..

## పి డి ఎఫ్ స్థానిక ఎన్నికల నుండి చట్టసభల వరకు పోటీ చేయాలి : పౌర సంక్షేమ సంఘం



కాకినాడ(:రాయల్ జర్నలిజం)మార్చి , 29 : శాసనమండలి సభ్యునిగా ఇళ్ల వేంకటేశ్వరరావు తన పదవీ కాలాన్ని ఆనాటి పుచ్చలపల్లి సుందరయ్య సి వి కె రావు తరహాలో నీతికి నిజాయితీకి నిలబడి తాను నమ్ముకున్న భగత్ సింగ్ ఆశయాల వారధిగా అవినీతి అక్రమాలపై పోరాటం చేస్తూ చేసిన నిరంతర నిస్వార్థ ప్రజాసేవ అత్యంత ఆదర్శ ప్రాయమని పౌర సంక్షేమ సంఘం పేర్కొంది. నగరంలో యు టి ఎఫ్ హాలులో జరిగిన కార్యక్రమంలో పౌర కన్వీనర్ సామాజిక వేత్త దూసర్లపూడి రమణ రాజు మాట్లాడుతూ స్థానిక సంస్థల నుండి అసెంబ్లీ పార్లమెంట్ చట్టసభల వరకు పి డీ ఎఫ్ పోటీ చేయాలని పాలక ప్రతిపక్షాలకు ప్రత్యామ్నాయ వారధిగా నిలవాలని కోరారు. స్వాతంత్ర్యం సిద్ధించిన రోజుల్లో పుచ్చల పల్లి సుందరయ్య ప్రజాస్వామ్య పునాదులు వేయగా తెదేపా ఏర్పాటుతో ఎన్ టి ఆర్ హయాం నందు నూతన తరం ముందుకు వచ్చిందని ప్రస్తుత వెగటు రాజకీయాల్లో ప్రజాదరణ కోరే ప్రత్యామ్నాయ శక్తిగా ప్రజల్లోకి పి డి ఎఫ్ రావాలన్నారు. సుందరయ్య చిత్రపటాన్ని అందించి ఎర్ర కండువాతో ఐ వి సేవలను కాకినాడ నగర ప్రజల తరపున కొనియాడుతూ అభినందనలు తెలియజేశారు. అడగ వలసిన చోట అడగాలని నిలదీయాల్సిన చోట నిలదీయాలని ప్రశ్నించాల్సిన ప్రతి సందర్భంలోనూ ముందడుగు వేస్తేనే ప్రజాస్వామ్యం వర్ధిల్లుతుందని ఇళ్ల వేంకటేశ్వర రావు తన అనుభవాల సారాంశాన్ని నేటి సమాజానికి అందించడం హర్ష దాయకమన్నారు.

# 41 వ వార్డ్ ఇన్చార్జ్ జొన్నాడ వెంకటరమణ ఆధ్వర్యంలో ఘనంగా టీడీపీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

కాకినాడ (:రాయల్ జర్నలిజం)మార్చి , 29 : శనివారం కాకినాడలోని గాంధీనగర్ తెలుగు దేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవాన్ని జరుపుకున్నారు. 41వ వార్డు ఇన్చార్జ్ జొన్నాడ వెంకటరమణ జెండాను ఎగురవేశా రు. తెలుగు దేశం నాయకుడు కృష్ణ తెలుగు దేశం బలహీన వర్గాల అభ్యున్నతికి కట్టుబడి ఉందని నొక్కి చెప్పారు. శ్రీ ఎన్.టి.రామారావు నాయకత్వంలో టిడిపి పార్టీ 2 రూపాయల బియ్యం, మహిళలకు ఆస్తి హక్కులు, పేదలకు ఇళ్ళు వంటి మంచి పథకాలను ప్రారంభించింది. ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వర్ రావు నాయకత్వాన్ని అందరు సభ్యులు అభినందించారుఈ కార్యక్రమానికి గాంధీ పార్క్ వాకర్స్ వెల్ఫేర్ అసోసియే షన్ అధ్యక్షుడు పరస సురేష్ కుమార్ హాజరయ్యారు, యోగా సభ్యులు తో పాటు, పెద్ద సంఖ్యలో వాకర్లు. 40 వార్డ్ ఇన్చార్జ్ రాణి, సూరిబాబు, సుబ్రహ్మణ్యం, ఆంజనేయులు, , పి. ప్రసాద్, శ్రీను, సింగర్స్ శ్రీధర్, పి వీరభద్రరావు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.అందరికీ అల్పాహారం, కాఫీ



# సీనియర్ జర్నలిస్టు మధుసూదన రావుకు ఉగాది పురస్కారం



కాకినాడ(:రాయల్ జర్నలిజం)మార్చి , 29 : 60 సంవత్సరాలు పైబడి జర్నలిస్టు రంగంలో తన ప్రతిభను చాటుకుంటూ దేశ ప్రధానులు, రాష్ట్రపతులతో పాటు ఈ రాష్ట్ర ముఖ్య మంత్రులు, ఇతర ఉన్నత అధికారుల యొక్క మన్ననలు పొందిన సీనియర్ జర్నలిస్టు మధుసూదనరావును విశ్వగురు ప్రపంచ రికార్డు వారు ఉగాది పురస్కారంతో సత్కరించారు. శనివారం ఉదయం కాకినాడలో ఓ హెూటల్లో పిఠాపురంకు చెందిన విశ్వ విజినరీ పీఠాధిపతి డాక్టర్ ఉమర్ ఆలీషా ముఖ్య అతిథిగా పాల్గొన్న విశ్వగురు వరల్డ్ రికార్డ్ సీఈవో డాక్టర్ సత్య వోలు రాంబాబు ఆధ్వర్యంలో మధుసూదన్ రావును ఘనంగా ఉగాది పురస్కారంతో సత్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఉమర్ అలీషా మాట్లాడుతూ, భారతదేశ మూల స్తంభాలలో ఒకటైన జర్నలిజం ఉనికిని ఈ రాష్ట్రంలో కాపాడుతున్న ఎందరో మహానుభావులు ఉన్నారని అందులో తంగిశెట్టి మధుసూదన రావు ముందుంటారని కొనియాడారు. ఎన్నో దేశ రాష్ట్ర ఆంగ్ల పత్రికలలో పనిచేసిన అనుభవంతో గుర్తింపు పొంది ఈ దేశ రాష్ట్ర పాలకుల యొక్క దృష్టిలో తనకంటూ ఓ గుర్తింపు పొందిన జర్నలిస్టు మధుసూదన్ రావు అని అన్నారు. సుమారు 60 సంవత్సరాలు పైబడి ఇది వృత్తిలో 80 సంవత్సరాలు దాటిన సరే ఇప్పటికీ కొనసాగుతూ తన వృత్తి పట్ల అంకితభావంతో పనిచేస్తున్న మధుసూదనరావు జర్నలిస్టులు అందరికీ ఆదర్శప్రాయుడు అని కితాబునిచ్చారు. ఈ ఉగాది పురస్కారాల కార్యక్రమంలో రాష్ట్ర ఫిలిం డైరెక్టర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వీర శంకర్, ప్రైమ్ టీవీ9 సీఈవో డాక్టర్ పైడికొండల కిషోర్ కుమార్, సుందరపల్లి గోపాలకృష్ణ, కేవీపీ సత్యనారాయణ తో పాటు వివిధ రంగాల కళాకారులు నగర ప్రముఖులు పాల్గొన్నారు.

# ప్రవీణ్ పగడాల మృతి కేసు సిఐడికి అప్పగించాలి

## క్రైస్తవులకు ప్రభుత్వం అండగా నిలవాలి: కాకినాడ క్రిస్టియన్ జెఎసి 31న కాకినాడలో భారీ శాంతి ర్యాలీ

కాకినాడ (:రాయల్ జర్నలిజం)మార్చి , 29 : అంతర్జాతీయ సువార్తికుడు ప్రవీణ్ పగడాల మృతి క్రైస్తవలోకానికి తీరని లోటు అని,ఆయన మృతి కేసు సిఐడికి అప్పగించాలని కాకినాడ క్రిస్టియన్ జెఎసి ముక్తకంఠంతో డిమాండు చేసింది.శనివారం కాకినాడ ఆనందం భారతి గ్రౌండ్ వెనుక వెంకటరత్నాపురంలో గల సెంట్రల్ చర్చిలో కాకినాడ నగర క్రైస్తవ సంఘాల జెఎసి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ప్రవీణ్ పగడాల మృతికి సంతాపం వ్యక్తం చేశారు.ఈసందర్భంగా పాస్టర్స్ జెఎసి నాయకులు బిషప్ జ్యోతి కుమార్ రెడ్డి, రెవ.డా.జోసెఫ్ బెన్నీ, ఎఐసిసి కాకినాడ జిల్లా అధ్యక్షుడు బ్రదర్ రిక్కీగూటంలు మాట్లాడుతూ ప్రవీణ్ పగడాల మృతిపై క్రైస్తవ సంఘాలలో పలు అనుమానాలు ఉన్నాయని వాటిని నివృతి చేయాల్సిన అవసరం ప్రభుత్వానికి ఉందన్నారు.క్రైస్తవులు శాంతికాముకులని,దేశం రాష్ట్రం,నాయకులు క్షేమం కోసం ప్రార్థించి శాంతిని కోరుకునేవారమని అన్నారు.సౌమ్యుడు, మృదు స్వభావి అయిన ప్రవీణ్ పగడాల మృతి జీర్ణించుకోలేక



పోతున్నామని బాధాతప్త స్వరంతో అన్నారు.ప్రవీణ్ ప్రగడల కుటుంబానికి ఆదరణ చేకూరాలని ప్రార్థించారు. ఇటువంటి అనుమానాస్పద మరణాలు ఏ ఒక్క దైవజనులు గురికాకూడదని దీనికి ప్రభుత్వం తగు చర్యలు చేపట్టాలని వారి కోరారు. ప్రవీణ్ పగడాల మృతి కేసు సిఐడితో విచారణ జరిపించి పూర్తి సహాయ సహకార అందించి క్రైస్తవులకు అండగా నిలవాలని కోరారు.ప్రవీణ్ పగడాల మృతికి నిరసనగా సోమవారం కాకినాడ భానుగుడి సెంటర్ నుండి కలెక్టరు కార్యాలయం వరకు శాంతి ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ శాంతి ర్యాలీలో కాకినాడలో గల అన్ని సంఘాల దైవ సేవకులు, క్రైస్తవ సంఘం నాయకులు, క్రైస్తవ సంఘాల సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు.ఈ సమావేశంలో యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ సలహా దారుడు,ఏపీ పాస్టర్స్ ఫెలోషిప్ వైస్ ప్రెసిడెంట్ జోసెఫ్ బెన్నీ,ఎఐసిసి కాకినాడ జిల్లా అధ్యక్షుడు రిక్కీ గూటం,ఎఐసిసి జనరల్ సెక్రటరీ స్టీఫెన్ ఆనంద్, సివైఎఫ్ అంతర్జాతీయ అధ్యక్షుడు బిహెచ్ వి.మూర్తిరాజు,సీరం ఐజాక్,మిస్పా విజయ్ కుమార్,ఎఐసిసి,రన్ ఫర్ జీసస్ కో- ఆర్డినేటర్ అంకిత్ రెడ్డి,ఎకె.శ్యామ్యూల్, ఎండి రాజు,డాక్టర్ ప్రభావతి, విలియమ్స్, కాకినాడ నగరంలో గల అన్ని సంఘాల పాస్టర్లు సుమారు రెండు వందల మంది పైగా పాల్గొన్నారు.

# బళ్ళా కు విశ్వగురు ఉగాది పురస్కారం



కాకినాడ(:రాయల్ జర్నలిజం)మార్చి , 29 : విశ్వగురు వరల్డ్ రికార్డ్(హైదరాబాద్) వారిచే శనివారం కాకినాడ రాయల్ పార్క్ కాన్ఫరెన్స్ హాల్ నందు సంస్థ సీఈఓ సత్యవోలు రాంబాబు ఆధ్వర్యంలో ఉగాది పురస్కారాలు 2025 కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్ర మంలో ముఖ్య అతిథిగా పిఠాపురం శ్రీ విశ్వ విజ్ఞాన విద్యా ఆధ్యాత్మిక పీఠం పీఠాధిపతి ఉమర్ అలీషా,తెలుగు ఫిల్మ్ డైరెక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు వీరశంకర్,రాజమండ్రి కమాండెంట్ ఎస్పీ కొండా నరసింహారావు,9టీవీ సీఈఓ కిషోర్ కుమార్ ల చేతుల మీదుగా గత ఇరవై అయిదు సంవత్సరాలుగా ప్రజల పక్షాన ప్రజలకు అనేక ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు, ఉచితంగా ప్రాథమిక వైద్య సేవలు, సామాజిక సేవలకు గాను పీఎంపీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బళ్ళా శ్రీనివాసరావు కు ఉగాది పురస్కారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఈవెంట్ చైర్మన్ సుందరపల్లి గోపాలకృష్ణ, వైస్ చైర్మన్ కేవీవీ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పీఎంపీ అసోసియేషన్ ప్రతినిధులు కె తాతారావు, సీహెచ్ ఏడుకొండలు,అబ్దుల్ రహమాన్ ఖాన్,కె శ్రీనివాస రావు, రవికుమార్, వీరభద్రరావు తదితరులు బళ్ళా శ్రీనివాసరావు ను అభినందించారు.

# వాడ వాడల రెపరెపలాడిన తెలుగుదేశం జెండా.. ఘనంగా 43వ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



కాకినాడ: (:రాయల్ జర్నలిజం)మార్చి , 29 : 43 ఏళ్ళుగా తెలుగు ప్రజలు తమ గుండెల్లో పెట్టుకున్న పార్టీ..తెలుగుదేశం పార్టీ. అని తెలుగుదేశం పార్టీ కాకినాడ రూరల్ కోఆర్డినేటర్ నులుకుర్తి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. శనివారం కాకినాడ రూరల్ నియోజకవర్గంలోని రూరల్ మండలంలో చీడిగా, ఇంద్ర పాలెం, వలసపాకల, రాజ్యసభ సభ్యులు సానా సతీష్ కార్యాలయం వద్ద,జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయాలలోజరిగిన 43వ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో నులుకుర్తి వెంకటేశ్వరరావు నాయకులు కార్యకర్తలతో కలిసిపాల్గొని 43వ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావదినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. చీడిగ గ్రామంలో మాజీ సర్పంచ్ పితాని అప్పన్న ఆధ్వర్యంలో జరిగిన పార్టీ ఆవిర్భావ కార్యక్రమంలో నూరుకుర్తి పాల్గొన్నారు.. ముందుగా గ్రామ దేవత అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నులుకుర్తి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ తెలుగువారి ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు 'అన్న' నందమూరి తారకరామారావు 29 మార్చ్ 1983లో పార్టీని స్థాపించడం జరిగిందన్నారు.తెలుగు వారి ఆత్మ గౌరవం కోసం పుట్టిన జెండా.తెలుగు వారిని అభివృద్ధి పథాన నడిపించిన జెండా.తెలుగు వారి ఆత్మగౌరవాన్ని చాటిన జెండా.తెలుగు వారికి ప్రపంచ వ్యాప్త గుర్తింపు ఇచ్చిన జెండా. తెలుగుదేశం పార్టీ జెండాని నులుకుర్తి పేర్కొన్నారు.దేశంలో మరే రాజకీయ పార్టీ కూడా తెలుగుదేశం స్థాయిలో ప్రజల జీవితాలను ప్రభావితం చేయలేదు. తెలుగు రాష్ట్రాల్లో అభివృద్ధి అనేది తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం ముందు..ఆ తరువాత అని ప్రతి ఒక్కరు గుర్తించే పరిస్థితి ఉందన్నారు. ప్రజల జీవితాల్లో ఆ స్థాయి మార్పులు తెచ్చిన ఏకైక పార్టీ తెలుగు దేశం పార్టీ అని నులు కుర్తి వెంకటేశ్వర పేర్కొన్నారు.కోటికి పైగా సభ్యత్వాలతో అసాధారణ రికార్డును సృష్టించిన ఘనత ఒక తెలుగుదేశం పార్టీకే దక్కుతుందని నులుకుర్తి ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నులుకుర్తి వెంకటేశ్వరరావు తో పాటు దేవ్ వెంకన్న, దేశాల వెంకటేశ్వరరావు, దమ్ము నూకరాజు, మల్లంపల్లి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNLISAM

# దౌత్య సంబంధాలతో విదేశీ జైళ్లలో మగ్గుతున్న భారతీయులకు విముక్తి!

న్యూఢిల్లీ : చిన్న తప్పు చేసినా చట్టం దృష్టిలో అది నేరమైతే శిక్ష అనుభవించాల్సిందే. ఒక్కోసారి తెలియకుండా చేసే తప్పులకు సైతం శిక్షలు ఎదుర్కోక తప్పదు. ఒక్కోసారి ఏ తప్పూ చేయకపోయినా.. పరిస్థితులు వారిని చట్టం ముందు దోషిగా నిలబెడుతుంటాయి. న్యాయసహాయం లభిస్తే తప్పుడు కేసుల నుంచి బయటపడే అవకాశం ఉంటుంది. తప్పుడు కేసుల నుంచి మనల్ని రక్షించేందుకు మనకోసం పోరాడే సొంత మనుషులు, హక్కుల సంఘాలు, మీడియా.. ఇలా ఎన్నో ఉంటాయి. కానీ దేశం కాని దేశంలో తెలిసో, తెలియకో చేసిన తప్పులకు జైలు పాలైతే.. పరిస్థితి ఓసారి ఊహించుకోండి. మన అనుకునేవారెవరూ అక్కడ ఉండరు.పోనీ తమ కేసు తామే వాదించుకుందామంటే.. ఎంత చదువుకున్నవారికైనా అక్కడి భాష, చట్టాల గురించి తెలియదు. పైగా సౌదీ దేశాల్లో చట్టాలు మరింత కఠినంగా ఉంటాయి. దారుణమైన శిక్షలు అమలు చేస్తారు. అలాంటి చోట జైలు పాలైతే.. భూమ్మీద నరకం అంటే ఏంటో రుచి చూడాల్సిందే. ఇలా చిన్న చిన్న తప్పులకు, అవగాహన లేక చేసిన పొరపాట్లకు విదేశాల్లో జైలుపాలై శిక్ష అనుభవిస్తున్న భారతీయులు వేల సంఖ్యలో ఉన్నారు. వారందరినీ విడిపించే ప్రయత్నాల్లో గత పదేళ్లలో భారత ప్రభుత్వం గణనీయమైన విజయాన్ని సాధించింది. ఇందుకు కారరణం.. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని భారత ప్రభుత్వం, ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలతో దౌత్య సంబంధాలను మెరుగుపరుచుకోవడం ఒకటైతే, ప్రపంచ పటంపై భారతదేశ స్థాయి ఒక్కసారిగా పెరిగి అగ్రరాజ్యాల సరసన నిలవడం మరొకటి.

**థండేల్ కథలే ఎక్కువ**

విదేశీ జైళ్లలో మగ్గుతున్న భారతీయుల విషయంలో 'థండేల్' సినిమా కథలే ఎక్కువ కనిపిస్తాయి. అంటే ఆ సినిమాలో ఉన్న ప్రేమకథ కాదు. సముద్రంలో చేపల వేటకు వెళ్లి పొరుగు దేశం ఆధీనంలో ఉన్న జలాల్లోకి తెలియకుండా ప్రవేశించి పట్టుబడిన కథలే ఎక్కువ. తమిళనాడు రాష్ట్రానికి చెందిన మత్స్యకారులు శ్రీలంక సైన్యానికి పట్టుబడ్డారన్న వార్తలు, గుజరాత్ తీరం వెళ్లిన మత్స్యకారులు పాకిస్తాన్ బలగాలకు దొరికిపోయారన్న వార్తలు నిత్యం చూస్తూనే ఉంటాం. భూమ్మీద అంటే సరిహద్దు రేఖలు, కంచె, సరిహద్దు రాళ్లు వంటివి ఉంటాయి. సముద్ర జలాల్లో కేవలం గస్తీ కాసే నావికాదళం, కోస్ట్ గార్డ్ వంటి బలగాలు తప్ప ఫలానా దేశ సరిహద్దు అని చెప్పడానికి ఆనవాళ్లు ఏమీ ఉండవు. ఒక్కోసారి తుఫాన్లు వంటి ప్రతికూల వాతావరణ పరిస్థితులు కూడా మత్స్యకారుల పడవలను పొరుగుదేశం జలాల్లోకి నెట్టేస్తుంటాయి.కారణం ఏదైతేనేం.. తమ దేశంలోకి అక్రమంగా చొరబడడం 'నేరం' కాబట్టి ఆయా దేశాలు వారిని అరెస్ట్ చేసి జైళ్లలో పెడుతుంటాయి. భారత జలాల్లోకి ప్రవేశించిన విదేశీయుల విషయంలో భారతదేశం కూడా ఇదే పని చేస్తుంది. పాకిస్తాన్‌తో సత్సంబంధాలు లేనప్పటికీ.. ఆ దేశ మత్స్యకారులు మన జైళ్లలో, మన దేశ మత్స్యకారులు ఆ దేశం జైళ్లలో ఉంటారు. ఇరు దేశాలు పరస్పరం సహకరించుకుంటూ మత్స్యకారుల విషయంలో మానవతాదృక్పథాన్ని అనుసరిస్తూ విడుదల చేసుకుంటున్నాయి. శ్రీలంకతో భారత్‌కు ఉన్న సత్సంబంధాల కారణంగా ఆ దేశం కూడా మత్స్యకారులను విడుదల చేస్తుంది. గత పదేళ్ల కాలంలో ఈ ప్రక్రియ మరింత వేగవంతం చేస్తూ.. సాఫీగా జరగడంలో మోదీ ప్రభుత్వం తీసుకున్న ప్రత్యేక చొరవ కనిపిస్తోంది.

**అరబ్ దేశాలతోనే అసలు సమస్య**

యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, సౌదీ అరేబియా, ఒమన్, ఖతార్ వంటి అరబ్ దేశాల్లో చట్టాలు అత్యంత కఠినంగా ఉంటాయి. చమురు నిల్వలతో ధనిక దేశాలుగా మారిన ఈ దేశాల్లో ఉపాధి కోసం వెళ్లే భారతీయులు పెద్ద సంఖ్యలో ఉంటారు. అక్కడి ఇళ్లల్లో పనిచేసే పనిమనుషుల నుంచి కంపెనీల్లో పనిచేసే ఫిట్టర్లు, ప్లంబర్లు, ఎలక్ట్రీషియన్లు సహా ఇతర పనులు చేసేవారిలో భారతీయుల సంఖ్యే అధికం. అక్కడి భాష రాకపోయినా సరే.. ఆ దేశాల కరెన్సీ విలువ భారత కరెన్సీ కంటే ఎక్కువ కావడంతో కొన్నాళ్లు అక్కడ పనిచేసి, సంపాదించుకుని స్వదేశానికి తిరిగొచ్చేయాలని అనుకుంటూ ఉంటారు. అలా వెళ్లినవారు అక్కడి చట్టాలు, నిబంధనలు తెలియక చేసిన తప్పులకు జైలు పాలవుతుంటారు. కొందరు ఏజెంట్ల చేతిలో మోసపోయి విజిటర్ వీసాపై ఆ దేశానికి వెళ్లి, గడువు ముగిసిన తర్వాత కూడా అక్కడే ఉండిపోతుంటారు. ఇలాంటివారు అక్కడి జైళ్లలో ఏళ్ల తరబడి మగ్గిపోతుంటారు.సొంత దేశంలోనే జైలుకు వెళ్లడం అంటే ఒక పీడ కల. అలాంటిది తమదికాని దేశంలో ఎలాంటి న్యాయసహాయం లభించని పరిస్థితుల్లో చిక్కుకుపోయిన భారతీయుల విషయంలో మోదీ సర్కారు ప్రత్యేక చొరవ చూపిస్తోంది. వారికి అక్కడి భారత రాయబార కార్యాలయాల ద్వారా న్యాయసహాయం అందించడంతో పాటు ఆయా



దేశాధినేతల క్షమాభిక్ష పొందేలా చూస్తోంది. గుజరాత్ ముఖ్యమంత్రిగా పనిచేసిన సమయంలో ఆ రాష్ట్రానికి చెందిన మత్స్యకారుల సమస్యతో పాటు అరబ్ దేశాల్లో జైలుపాలైనవారి కష్టాలు నరేంద్ర మోదీకి తెలుసు. అందుకే ప్రధాన మంత్రి అవ్వగానే.. ఈ అంశాన్ని తన ప్రాధాన్యతాంశాల్లో చేర్చారు. ఆయన ప్రధానిగా బాధ్యతలు చేపట్టేనాటికి విదేశీ జైళ్లలో మగ్గుతున్న భారతీయుల సంఖ్య 10 వేలకు పైగానే ఉంది. వారిలో 80 శాతానికి పైగా చిన్న చిన్న కేసుల్లో న్యాయసహాయం అందిస్తే బయటపడేవారే ఎక్కువ.

**'దౌత్యం' బలోపేతం.. ఖైదీల విడుదలకు మార్గం**

2014 నుంచి దాదాపు 10,000 మంది భారతీయ పౌరులను విదేశీ జైళ్ల నుంచి విడుదల చేసినట్లు విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంది. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ)లో ఇటీవల 500 మంది భారతీయ ఖైదీలకు క్షమాభిక్ష ప్రసాదించినట్లు విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ తెలిపింది. భారతదేశంలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సత్ప్రవర్తన కలిగిన ఖైదీలకు క్షమాభిక్ష ప్రసాదించి విడుదల చేస్తున్నట్టే.. విదేశాల్లోనూ ఆ తరహా విధానం అమలవుతోంది. ముఖ్యంగా అరబ్ దేశాల్లో 'రమ్‌జాన్' పర్వదినం సందర్భంగా ఆయా దేశాధినేతలు, రాజులు ఖైదీలకు క్షమాభిక్ష ప్రసాదిస్తూ ఉంటారు. భారత్ ఆయా దేశాలతో దౌత్య సంబంధాలను బలోపేతం చేసుకోవడం ద్వారా క్షమాభిక్ష మార్గంలో భారతీయ ఖైదీల విడుదలకు ప్రయత్నాలు చేస్తోంది.2022-2025 మధ్య %ఖూజు% ప్రతి సంవత్సరం వందలాది మంది భారతీయ ఖైదీలను క్షమించి విడుదల చేయడంలో భారత ప్రభుత్వ చొరవ చాలా ఉంది. పవిత్రమైన రంజాన్ లేదా ఇతర ఇస్లాం పర్వదినాల సమయంలో శిక్షలను మాఫీ చేస్తూ విడుదల చేస్తున్నారు. 2022లో ఖూజు 639 మంది భారతీయ ఖైదీలను విడుదల చేయగా, 2023లో ఈ సంఖ్య 700కు చేరింది. 2024లో 944 మంది, తాజాగా 2025లో 500 మంది భారతీయ ఖైదీలు విడుదలయ్యారు.యుఏఈతో పాటు సౌదీ అరేబియా, బహ్రెయిన్, ఇరాన్, కువైట్ జైళ్లలో మగ్గుతున్న భారతీయులకు కూడా క్షమాభిక్ష లభించేలా చేయడంలో భారత ప్రభుత్వం సఫలమైంది. 2019లో తన భారత పర్యటన సందర్భంగా సౌదీ క్రౌన్ ప్రిన్స్ మొహమ్మద్ బిన్ సల్మాన్ 850 మంది భారతీయ ఖైదీలను విడుదల చేయాలని ఆదేశించారు. ఖతార్ దేశంలో ఏకంగా మరణశిక్ష విధించిన 8 మంది భారత నావికాదళం సిబ్బందిని విడుదల చేయించడంలో భారత ప్రభుత్వం ఆ దేశంలో ఏర్పర్చుకున్న దౌత్య సంబంధాలే దోహదపడ్డాయి.2023లో 43 మంది, 2024లో 77 మంది భారతీయ పౌరులను ఇరాన్ విడుదల చేసింది. 2023లో విడుదలైన 43 మంది భారతీయుల్లో 12 మంది మత్స్యకారులే. 2019లో జైలులో ఉన్న 250 మంది భారతీయులను విడుదల చేయాలని బహ్రెయిన్ ప్రభుత్వం నిర్ణయించింది. ఆ ఏడాది ప్రధాని మోదీ దేశ పర్యటన సందర్భంగా ఖైదీలు విడుదలయ్యారు. 2017లో దౌత్య మార్గాల ద్వారా అనేక రౌండ్ల చర్చల తర్వాత, కువైట్ ఎమిర్ 22 మంది భారతీయ పౌరులను విడుదల చేయడంతో పాటు మరో 97 మంది శిక్షలను మార్చడానికి అంగీకరించారు.వేటకు వెళ్లి అనుకోకుండా విదేశీ జలాల్లోకి ప్రవేశించిన మత్స్యకారుల విషయంలో 2014 నుండి మొత్తం 3,697 మంది భారతీయ మత్స్యకారులను శ్రీలంక విడుదల చేసింది. 2014 తర్వాత పాకిస్తాన్‌తో సుదీర్ఘ దౌత్య ప్రయత్నాల తర్వాత 2,639 మంది మత్స్యకారులతో పాటు 71 మంది ఇతర నేరాలపై జైళ్లలో మగ్గుతున్న భారతీయ ఖైదీలను విడుదల చేయగలిగింది. భారత ప్రధాని వివిధ దేశాలతో ఇచ్చిపుచ్చుకునే ధోరణి అవలంబిస్తూ.. భారత్ కంటే పేద దేశాలకు అవసరమైన సహాయాన్ని అందిస్తూ దౌత్య సంబంధాలను మెరుగురుచుకుంటున్నారు. ముఖ్యంగా కోవిడ్-19 మహమ్మారి యావత్ ప్రపంచాన్ని కుదిపేసినప్పుడు భారత్ అందించిన వ్యాక్సిన్ దౌత్యం ఎంతో కీలకంగా మారింది. అదిప్పుడు భారత్‌కు ఉపయోగపడుతోంది.

# అమరావతిలో చంద్రబాబు అనూహ్య నిర్ణయం - ముహూర్తం ఫిక్స్..!




అమరావతి : ఏపీ రాజధాని అమరావతి వేదికగా కీలక నిర్ణయాలు జరుగుతున్నాయి. అమరావతిలో తిరిగి నిర్మా పనులు ప్రారంభించేందుకు టెండర్లు ఖరారయ్యాయి. ప్రపంచ బ్యాంకు తో పాటుగా హడ్కో నుంచి రుణం మంజూరు అయింది. పనుల ప్రారంభోత్సవానికి ప్రధానిని ఆహ్వానించి ఘనంగా చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇదే సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అమరావతి వేదికగా మరో అనూహ్య నిర్ణయం తీసుకున్నారు. ఇందుకు ముహూర్తం ఖరారు చేసారు. దీంతో, ఏప్రిల్ నెలలో అమరావతి వేదికగా కీలక పరిణామలు చోటు చేసుకునే అవకాశం కనిపిస్తోంది.

సొంతింటి శంకుస్థాపన : ముఖ్యమంత్రి చంద్రబాబు సొంతింటి నిర్మాణానికి నిర్ణయించారు. ఇందు కోసం శంకుస్థాపన తేదీ ఖరారు చేసారు. ఏప్రిల్ తొమ్మిదిన శంకుస్థాపన జరగనుంది. ఇప్పటికే సొంతింటి నిర్మాణం కోసం అమరావతిలోని వెలగపూడి గ్రామ పరిధిలో ఇంటి కోసం 5 ఎకరాలను ముఖ్యమంత్రి కుటుంబం కొనుగోలు చేసింది. ఆ స్థలాన్ని చదును చేసే పనులు పూర్తి చేస్తున్నారు. వెంటనే ఇంటి నిర్మా న్ని ప్రారంభించి త్వరగా పూర్తి చేయాలని నిర్ణయం తీసుకున్నారు. స్థలాన్ని పరిశీలించిన వాస్తు సిద్ధాం తి కొన్ని కీలక సూచనలు చేసారు. గవర్నమెంట్ కాంప్లెక్స్ కి రెండు కిలోమీటర్ల దూరంలోనే చంద్రబాబు నివాసం నిర్మిస్తున్నారు.

రిజిస్ట్రేషన్ కోసం : సీఎం చంద్రబాబు కృష్ణా ది ఒడ్డున ఉండవల్లిలో లింగమనేనికి చెందిన అతిథి గృహంలో గత పదేళ్లుగా ఉంటున్నారు. తాజాగా అమరావతిలో సువిశాల స్థలాన్ని కొనుగోలు చేశారు. భవిష్యత్తు కుటుంబ అవసరాలు, తన హెూదా, వంటి అంశాలను దృష్టిలో పెట్టుకుని ఈ స్థలం వైపు మొగ్గు చూపారు. రోడ్డుకు ఆనుకుని ఉన్న 25 వేల చదరపు గజాల ప్లాట్ అనుకూలంగా ఉంటుందని నిర్ణయానికి వచ్చారు. ఇది ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు రైతుల పేరున ఉన్న రిటర్నబుల్ ప్లాట్. ఇప్పటికే రైతులకు డబ్బు చెల్లించినట్లు తెలిసింది. దీనికి నాలుగు వైపులా రోడ్డు ఉండడం ప్రధానంగా రాజధానిలో కీలకమైన సీడ్ యాక్సెస్ దీని పక్క నుంచి వెళ్తుండడంతో ఈ స్థలాన్ని ఎంపిక చేశారు.

నిర్మాణ పనులు : చంద్రబాబు స్థలం సమీపంలో ఎన్జీవో నివాస సముదాయాలు, న్యాయమూర్తుల బంగ్లాలు, విట్ విశ్వవిద్యాలయం, తాత్కాలిక హైకోర్టు రెండు కిలోమీటర్ల దూరంలోనే ఉండడంతో పాటు రవాణా పరంగానూ అనుకూలతులు ఉన్నట్లు భావించి కొనుగోలు చేశారు. ఇంటి నిర్మాణం, పునాది పటిష్టం తదితర అంశాలకు సంబంధించి ఇప్పటికే పలుచోట్ల మట్టి పరీక్షలు కూడా జరిపారు. దాదాపు 5 ఎకరాల్లో ఉన్న ప్లాట్?లో కొంత విస్తీర్ణంలోనే ఇంటిని నిర్మించేలా ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. మిగిలిన విస్తీర్ణంలో ఉద్యానవనం, రక్షణ సిబ్బందికి గదులు, వాహనాల పార్కింగ్, తదితర అవసరాల కోసం వినియోగించనున్నారు. రాజధాని పనుల ప్రారంభం వేళ ముఖ్యమంత్రి ఇంటి నిర్మాణం నిర్ణయం స్థానికుల్లో ఆసక్తి కరంగా మారింది.

# పుట్టింటి నుంచి అత్తారింటికి తీసుకొచ్చాడని.. భర్త తాగే కాఫీలో..!



న్యూఢిల్లీ : భర్తతో విభేదాలు వస్తున్నాయని ఓ భార్య అత్తింటి నుంచి పుట్టింటికి వచ్చేసింది. కానీ, పెద్దలు, పోలీసులు పంచాయితీ చేసి భార్యను కాపురానికి తీసుకెళ్లాలని ఆ భర్తకు సూచించడంతో.. తన భార్యను కాపురానికి తీసుకొచ్చాడు భర్త. కానీ, వచ్చి రావడంతోనే తాను ఓ పని మీద ఇక్కడికి వచ్చానంటూ భర్త కుటుంబ సభ్యులకు ఆమె షాకిచ్చింది. వారం తిరిగే సరికి ఆ భర్త ఆస్పత్రి పాలయ్యాడు. తన అన్నను చంపేందుకు వదిన కాఫీలో విషం కలిపి ఇచ్చిందంటూ ఆమె ఆడపడుచు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో.. అసలు మొత్తం వ్యవహారం బయటపడింది. ప్రియుడితో సరసాల కోసం భర్త అడ్డు తొలగించుకోవాలని భావించి.. అతను తాగే కాఫీలో విషయం కలిపి ఇచ్చిన దారుణం ఘటన వెలుగులోకి వచ్చింది.ఈ ఘటన ఉత్తరప్రదేశ్‌లోని ముజఫర్‌నగర్‌లో చోటు చేసుకుంది. పూర్తి వివరాల్లోకి వెళ్తే.. ఖతౌలిలోని భంగేలా గ్రామానికి చెందిన అనుజ్ శర్మ రెండేళ్ల క్రితం ఫరూఖ్‌నగర్‌కు చెందిన పింకి అలియాస్ సనాను వివాహం చేసుకున్నాడు. కొంత కాలం తర్వాత వారి విభేదాలు మొదలయ్యాయి. దీంతో పింకి పుట్టింటికి వెళ్లిపోయి.. భర్త అనుజ్‌పై ఘజియాబాద్ పోలీస్ స్టేషన్‌లో గృహ హింస కేసు కూడా పెట్టింది. పోలీసుల మధ్యవర్తిత్వం తర్వాత, అనుజ్ పింకీని వారం రోజుల కింద ఇంటికి తీసుకురావడానికి అంగీకరించాడు. ఆ తర్వాత కూడా వారి మధ్య వివాదాలు కొనసాగాయి. మార్చి 25న అనుజ్ ఉన్నట్టుండి తీవ్ర అనారోగ్యానికి గురయ్యాడు. దీంతో కుటుంబ సభ్యులు అతన్ని ఆస్పత్రికి తరలించారు. అనుజ్ కుటుంబ సభ్యులకు పింకీపై అనుమానం వచ్చి.. అనుజ్‌కు ఆమె కాఫీలో విషం కలిపి ఇచ్చిందంటూ పోలీసులకు ఫిర్యాదు చేశారు.గొడవల తర్వాత ఆమె తిరిగి కాపురానికి వచ్చిన సమయంలో.. తాను ఒక పని మీద ఒక్కడి వచ్చానని తమతో చెప్పినట్లు కూడా అనుజ్ కుటుంబ సభ్యులకు పోలీసులకు తెలియజేశారు. పెళ్లికి ముందు పింకీ మరొక వ్యక్తిని ప్రేమించిందని, అతనితో తరచుగా ఫోన్‌లో మాట్లాడేదని అనుజ్ సోదరి ఆరోపించింది. ఈ విషయంలో అనుజ్ ఆమెను హెచ్చరించినప్పటికీ ఆమె అతనితో వివాహేతర బంధం కొనసాగించినట్లు పేర్కొంది. అనుజ్ పనికి వెళ్లగానే పింకి తన ప్రేమికుడితో మాట్లాడేదని, అతనే కాకుండా తన మేనల్లుడితో కూడా పింకీ శారీరక సంబంధం పెట్టుకున్నట్లు అనుజ్ సోదరి మీనాక్షి పేర్కొంది. ఈ విషయాల్లోనే ఇద్దరి మధ్య గొడవలు జరుగుతుంటే.. చివరికి ఎలాగైన మా అన్నను చంపాలని కాఫీలో విషయం కలిపి ఇచ్చిందంటూ మీనాక్షి ఆరోపించింది. ఒక వైపు తన అన్న ఆస్పత్రిలో ఐసీయూలో ఉంటే పింకీ మాత్రం తన పుట్టింటికి వెళ్లిపోయిందంటూ పేర్కొంది. కాగా మీనాక్షి ఫిర్యాదుతో ఖతౌలి పోలీసులు పింకీపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# కోనసీమ కొబ్బరి రైతులకు కలిసొచ్చిన రామనవమి! ఉత్తరాది రాష్ట్రాలకు భారీగా ఎగుమతులు

అమరావతి : అంబేద్కర్ కోనసీమ జిల్లాలో వరి పంట తరువాత అధికంగా వుండే పంట కొబ్బరి. అలాంటి కొబ్బరికి జనవరి తరువాత మంచి ధర ఉన్నప్పటికీ ఇతర ప్రాంతాల్లో నుంచి ఆశించిన మేర ఆర్డర్లు లేకపోవడంతో ఇతర రాష్ట్రాలకు ఎగుమతులు సన్నగిల్లాయి. కానీ, ఉగాది, శ్రీరామనవమి పండుగల నేపథ్యంలో రైతులు, వ్యాపారులకు ఇతర ప్రాంతాల నుంచి ఆర్డర్లు రావడంతో ఆనందంగా ఉన్నప్పటికీ మరో పక్క కూలీల కొరత తీవ్రంగా వేధిస్తోంది. శ్రీరామ నవమి పండుగను దేశవ్యాప్తంగా వైభవంగా నిర్వహించుకోనున్న నేపథ్యంలో ఉత్తరాది రాష్ట్రాల నుంచి కోనసీమ వ్యాపారులు, రైతులకు భారీగా ఆర్డర్లు వస్తున్నాయి. శ్రీరామనవమి సందర్భంగా కోనసీమ కొబ్బరి మార్కెట్ ఊపందుకుంది.గతేడాది ఇదే సమయంలో 20 నుంచి 25 లారీల ఎగుమతులు జరగగా, ప్రస్తుతం కోనసీమతోపాటు ఉభయగోదావరి జిల్లాల నుంచి 100 లారీలకు పైగా ఎగుమతులు జరుగుతున్నాయి. ఉత్తరాది రాష్ట్రాలైన ఛత్తీస్ ఘడ్, పశ్చిమ బెంగాల్, బీహార్, అసోం, కర్ణాటక, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, ఢిల్లీ, మధ్యప్రదేశ్ తోపాటు ఈ ఏడాది జమ్ముకాశ్మీర్ రాష్ట్రం నుంచి భారీగా ఆడర్లు వస్తున్నాయని వ్యాపారులు చెబుతున్నారు. ఉగాది



సందర్భంగా కర్ణాటకలో గుడిపావడా పండుగను వైభవంగా నిర్వహిస్తారు. అక్కడ కొబ్బరికాయలను ఈ పండుగకు ఎక్కువగా వినియోగిస్తారు. దీంతో ఆ రాష్ట్రానికి కొబ్బరి ఎగుమతులు జోరుగా సాగుతున్నాయి. అలాగే కోల్ కత్తాలో ప్రతి అమావాస్యకు ఆ ప్రాంత ప్రజలు కొబ్బరిని ఎక్కువగా వినియోగిస్తారు.ఈ ఏడాది శివరాత్రికి భారీగా ఆర్డర్లు వస్తాయని భావించిన రైతులకు శివరాత్రికి అశించినంత మేర ఆర్డర్లు లేకపోవడంతో రైతుల వద్దే కొబ్బరికాయల రాశులు నిలిచిపోయాయి. అయితే పండగలు పూర్తయినప్పటికీ ఎండలు పెరగడం వల్ల కూడా ప్రస్తుతం కొబ్బరి ఎగుమతులు భారీగా జరుగుతున్నాయని వ్యాపారులు విశ్లేషిస్తున్నారు. తమిళనాడు రాష్ట్రంలో కొబ్బరి దిగుబడి తగ్గడం ఇక్కడ ఎగుమతులు ఊపందుకోవడానికి మరో కారణంగా వ్యాపారులు చెబుతున్నారు. ప్రధానంగా శ్రీరామనవమి ప్రభావంవల్ల ఈస్థాయిలో ఎగుమతులు జరుగుతున్నాయి అంటున్నారు.దేవుడు వరమిచ్చినా పూజారి వరమివ్వడం లేదనే చందంగా మారింది కోనసీమలో కొబ్బరి రైతులు, వ్యాపారుల పరిస్థితి. కోనసీమ కొబ్బరి మార్కెట్లో ఎగుమతులు ఊపందుకున్నప్పటికీ ఒలువు కార్మికులు, లోడింగ్ కూలీలు, లారీల కొరత వేధిస్తుండడంతో రైతులు ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన ఆర్డర్లను సకాలంలో అందించలేకపోతున్నారు. దీనికితోడు లోడింగ్ చేసేవారు, లారీలకు మంచి డిమాండ్ ఏర్పడింది. దీంతో కొంతమంది వ్యాపారులు ఆర్డర్లు వచ్చినప్పటికీ ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన ఆర్డర్లను సకాలంలో అందించలేకపోతున్నామంటున్నారు.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNLISAM

# టీడీపీ పదవులపై లోకేష్ ఫార్ములా..! రెడ్ బుక్ పేరెత్తితే గుండెపోటు..!



అమరావతి :ఎత్తిన పసుపు జెండా దించని సైన్యమే మన బలమని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఇవాళ కార్యకర్తలను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో జరిగిన పార్టీ ఆవిర్భావ సభలో లోకేష్ మాట్లాడారు. కార్యకర్త గుర్తింపు కోసం ఇంటా, బయటా పోరాడతానని లోకేష్ ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. పనిచేసే వారికే పదవులు ఇవ్వాలన్నది తమ విధానమని, పార్టీలో యువరక్తం నింపేందుకు సహకరించాలని నేతల్ని కోరారు. సంక్షేమ సారథి ఎన్టీఆర్... అభివృద్ధి ప్రదాత చంద్రన్న అని తెలిపారు.

### పసుపు జెండా ఎమోషన్

పసుపు జెండా తమకు ఎమోషన్ అని, 43 ఏళ్ల ప్రయాణం లో ఎన్నో విజయాలు, మరెన్నో సంక్షోభాలు ఎదుర్కొన్నామని నారా లోకేష్ తెలిపారు. ఎన్ని కష్టాలు వచ్చినా ఎత్తిన పసుపు జెండా మాత్రం దించని కేడర్ తమకు మాత్రమే సొంతమన్నారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం ఒక సంచలనమని, మొదటి గెలుపు ఓ చరిత్ర, రాజకీయాల్లో రికార్డులు కొట్టాలన్నా, వాటిని తిరగరాయాలన్నా అది మనకే సాధ్యమని చెప్పుకొచ్చారు. మూడు అక్షరాలు తెలుగు వారి ఆత్మగౌరవం కోసం తొడగొట్టాయని, ఆ మూడు అక్షరాలే తెలుగు ప్రజల గుండె చప్పుడుగా మారాయని తెలిపారు. ఆ ప్రభంజనం పేరే ఎన్టీఆర్ అన్నారు.

### కరుడుగట్టిన సైన్యమే బలం

నందమూరి తారకరామారావు 43 ఏళ్ల క్రితం టీడీపీకి పునాది వేసారని, ఆ ముహూర్తబలం గొప్పదని లోకేష్ తెలిపారు. పునాది గట్టిదన్నారు. పార్టీ పెట్టిన 9 నెలల్లోనే అధికారంలోకి వచ్చి తెలుగువాడి సత్తా ఏంటో ఢిల్లీకి తెలిసేలా చేసిన దమ్మున్న నాయకుడు అన్న ఎన్టీఆర్ అన్నారు. 43ఏళ్ల సుదీర్ఘ ప్రస్థానంలో ఎన్నో సవాళ్లను ఎదుర్కొన్నామని, ప్రత్యర్థులు మీద పడుతున్నా మీసం మెలేసి తొడకొట్టిన అంజిరెడ్డి తాత లాంటి కార్యకర్తలు మన ధైర్యం అన్నారు. మెడ మీద కత్తి పెట్టి వాళ్ల నాయకుడి పేరు చెప్పమంటే జై టిడిపి, జై చంద్రబాబు అంటూ ప్రాణాలొదిలిన చంద్రయ్య లాంటి కరుడుగట్టిన కార్యకర్తలు మన పౌరుషం అన్నారు. ప్రత్యర్థులు కత్తులతో దాడి చేసి రక్తమోడుతున్నా పోలింగ్ బూత్ నుంచి కదలని మంజుల లాంటి కార్యకర్తలు మన దమ్ము అన్నారు.

### ఎన్టీఆర్ చేసిందిదే..

సమాజమే దేవాలయం - ప్రజలే దేవుళ్ళు అన్న సిద్ధాంతంతో ఎన్టీఆర్ పార్టీని స్థాపించారని, పార్టీ ఆవిర్భావం నుండి నేటివరకూ ఎన్నికష్టాలు ఎదురైనా అదే స్ఫూర్తితో పనిచేస్తున్నామని తెలిపారు. దేశానికి సంక్షేమాన్ని పరిచయం చేసింది అన్న ఎన్టీఆర్ అని, దేశానికి అభివృద్ధిని పరిచయం చేసింది మన పేదల పెన్నిధి చంద్రన్న అన్నారు. తెలుగు వారి ఆత్మగౌరవం ఢిల్లీకి తెలిసేలా చేసింది అన్న ఎన్టీఆర్ అని, తెలుగువారిని ప్రపంచపటంలో పెట్టింది చంద్రన్న అని తెలిపారు. రూ.2లకే కిలో బియ్యం, నిరుపేదలకు పక్కా ఇళ్లు, గురుకుల పాఠశాలలు, మహిళలకు ఆస్తిహక్కు, వృద్ధాప్య పింఛను లాంటి అనేక సంక్షేమ కార్యక్రమాలు దేశానికి టీడీపీ పరిచయం చేసిందన్నారు. చదువుకున్న యువతకు సీట్లు ఇచ్చి, పటేల్ పట్వారి వ్యవస్థను రద్దు చేసి, బిసిలకు ఆర్థిక, రాజకీయ స్వాతంత్ర్యం ఇచ్చింది టిడిపి అన్నారు.

### గల్లీ తెలుసు... ఢిల్లీ తెలుసు!

తమకు గల్లీ పాలిటిక్స్ తెలుసని, ఢిల్లీ పాలిటిక్స్ తెలుసని నారా లోకేష్ తెలిపారు. జాతీయ రాజకీయాల్లోనూ సైకిల్ ముద్ర ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వాలను శాసించే అవకాశం వచ్చినా ఎప్పుడూ స్వార్ధానికి వాడుకోలేదన్నారు. రాష్ట్ర ప్రయోజనాలే ముఖ్యం అని చెప్పిన ఏకైక పార్టీ టిడిపి అన్నారు. అబ్దుల్ కలాంను రాష్ట్రపతి చేయడంలో తమ కృషి ఉందని, జిఎంసి బాలయోగిని పార్లమెంట్ కు మొదటి దళిత స్పీకర్ చేసింది తామేనన్నారు. అంబేద్కర్ కు భారతరత్న రావడంలో కీలకపాత్ర పోషించామన్నారు. హైవేల నిర్మాణం, విద్యుత్, టెలికం, ఐటీ రంగాలు, డిజిటల్ పేమెంట్స్ ఇలా అనేక సంస్కరణలు తీసుకురావడంలో కీలక పాత్ర పోషించామన్నారు. టీడీపీ జెండా పీకేస్తామని వచ్చిన వారు అడ్రెస్స్ లేకుండా పోయారన్నారు.

### జగన్ పై లోకేష్ పంచ్ లు

2019 వరకూ మనం చూసిన రాజకీయం వేరు, 2019 నుండి 2024 వరకూ మనం చూసిన రాజకీయం వేరని లోకేష్ తెలిపారు. అయిదేళ్ల గతంలో ఎన్నడూ చూడని అరాచక పాలనను మనం ఎదుర్కొన్నామన్నారు. మన దేవాలయంపై దాడి చేస్తే వెన్నుచూపకుండా ఎదురునిలబడ్డామన్నారు. అధినేత ఇంటికి తాళ్లు కడితే తాళ్లు తెంచుకొని పోరాడామన్నారు. క్లైమోర్ మైన్ల కే భయపడని బ్లడ్ మనదన్నారు. కామిడీ పీసులకు భయపడతామా? అని ప్రశ్నించారు. నలుగురు ఎమ్మెల్యేలను లాక్కొని ప్రతిపక్ష హోదా లేకుండా చేస్తాం అన్నవారికి ప్రతిపక్ష హోదా లేకుండా ఇంటికి పంపామన్నారు. ప్యాలెస్ లు బద్దలు కొట్టామని, 2024 ఎన్నికల్లో 94 శాతం స్ట్రయిక్ రేట్ అన్నారు. 58 శాతం ఓట్ షేర్ తో 8 ఉమ్మడి జిల్లాలు క్లీన్ స్వీప్ చేశామన్నారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో 65 శాతం ఓట్ షేర్ సాధించామన్నారు.

### కార్యకర్తలకు గుర్తింపుపై లోకేష్

టీడీపీలో కార్యకర్తే అధినేత అని లోకేష్ తెలిపారు. ఈ మాట తాను ఊరికే అనడం లేదని, దేశంలో కార్యకర్తలకు గౌరవం ఇచ్చే ఒకే ఒక్క పార్టీ టిడిపి అన్నారు. మంచి చేస్తే మెచ్చుకుంటారని, తప్పు చేస్తే తాట తీస్తారని తెలిపారు. కోటి సభ్యత్వాలు అనేది ఒక ప్రాంతీయ పార్టీకి అసాధ్యమైన రికార్డు అన్నారు. దాన్ని సాధించామన్నారు. కేవలం 83 రోజుల్లో కోటి సభ్యత్వాలు నమోదు చేశామని, ఏపీలో కోటి 53 వేల 551 సభ్యత్వాలు, తెలంగాణాలో లక్షా 78 వేల సభ్యత్వాలు.. రెండు తెలుగు రాష్ట్రాలతోపాటు 1 కోటి 2 లక్షల 35 వేల 857 సభ్యత్వాలు నమోదయ్యాయన్నారు. ప్రమాద బీమా రూ.2 లక్షల నుంచి రూ.5 లక్షలకు పెంచామని, కార్యకర్తల సంక్షేమం కోసం ఇప్పటివరకు రూ.140 కోట్లు ఖర్చు చేశామన్నారు. కార్యకర్తలకు తగిన గుర్తింపు ఇస్తామని, 2004లో ఫ్యాక్షన్ గొడవల్లో చనిపోయిన కార్యకర్తల పిల్లలను చదివించి ఉద్యోగాలకు వచ్చేవరకు నిలబడింది చంద్రబాబు అన్నారు . పాదయాత్రలో ఫ్యాక్షన్ బాధిత కుటుంబాలను కలిశానని, ప్రస్తుతం వారు వివిధ కంపెనీల్లో ఉన్నతస్థాయికి చేరారన్నారు. దేశ చరిత్రలో ఏ పార్టీలో అది జరగలేదన్నారు.

### పనిచేసే వారికి ప్రమోషన్

కార్యకర్తల కోసం తాను బయట ఎంత పోరాడతానో పార్టీలో కూడా అంతే పోరాడతానని లోకేష్ తెలిపారు. తన లక్ష్యం ఒక్కటే పార్టీ కోసం కష్టపడే కార్యకర్తలు, నాయకులను గుర్తించడమే అన్నారు. గ్రామ స్థాయి నాయకుడు రాష్ట్ర స్థాయి నాయకుడిగా ఎదగాలి అనేది తన కోరిక అన్నారు. రెండు టర్మ్ లు ఒక పదవి చేసిన తరువాత పైకి అయినా వెళ్ళాలి లేదా ఒక టర్మ్ గ్యాప్ అయినా తీసుకోవాలని ప్రతిపాదించానని, ఇది జరిగితే పార్టీలో కదలిక వస్తుందన్నారు. జాతీయ ప్రధాన కార్యదర్శిగా నాలుగోసారి పనిచేస్తున్నానని, పార్టీలో ప్రక్షాళన తనతోనే మొదలు పెట్టాలని కోరారు. సీనియర్లను గౌరవిస్తానని, పనిచేసే జూనియర్లకు ప్రమోషన్ ఇస్తానని తెలిపారు.. పార్టీ మరో నలభై ఏళ్లు బ్రతకాలి అంటే కొత్త రక్తం ఎక్కించాలన్నారు. పనిచేసిన వారికే పదవి అనేది తన విధానమని, నాయకుల చుట్టూ కాదు ప్రజల చుట్టూ తిరిగే వారికే పదవులు ఇస్తామన్నారు. పార్టీలో పూర్తి స్థాయి ప్రక్షాళన చేస్తామని, త్వరలోనే అన్ని నామినేటెడ్ పోస్టులు భర్తీ చేస్తున్నామని తెలిపారు.

### రెడ్ బుక్ పేరెత్తితే గుండెపోటు

ఇక ఎక్కడికి వెళ్లినా అందరూ రెడ్ బుక్, రెడ్ బుక్ అంటున్నారని, రెడ్ బుక్ గురించి తాను మాట్లాడాల్సిన అవసరం లేదని లోకేష్ తెలిపారు. రెడ్ బుక్ పేరు చెప్పగానే కొంతమందికి గుండెపోటు వస్తుందన్నారు. కొంతమంది బాత్ రూం లో జారిపడి చేతులు విరగ్గొట్టుకుంటున్నారని, అర్దం అయ్యిందా రాజా అని సెటైర్లు వేశారు. అధికారంలో ఉన్నాం అని గర్వం వద్దని, ఇగో వద్దని, అందరం కలిసి పనిచేద్దామన్నారు. ప్రజల ఆశీస్సులు ఉంటేనే మనం ఉంటామన్న విషయాన్ని కార్యకర్తలు గుర్తు పెట్టుకోవాలని, ప్రజల మనసు గెలిచేందుకు ప్రతి కార్యకర్త, నాయకుడు నిరంతరం శ్రమించాలని లోకేష్ పేర్కొన్నారు.

# పిఠాపురంలో వర్మ రిటర్న్ గిఫ్ట్ - సీన్ రివర్స్..!!



అమరావతి : ఏపీలో రాజకీయాల్లో కొత్త సమీకరణాలు తెర మీదకు వస్తున్నాయి. కూటమి ప్రభుత్వం కొలువు తీరి పది నెలలు పూర్తవుతోంది. మూడు పార్టీలు కూటమిగా కొనసాగుతూనే తమ బలం పెంచుకునే వ్యూహాలకు పదును పెడుతున్నాయి. తాజాగా జరిగిన స్థానిక సంస్థల ఉప ఎన్నికల్లో వైసీపీ మెజార్టీ సీట్లు గెలుచుకోవటం తో రాజకీయం కొత్త టర్న్ తీసుకుంటోంది. ఇదే సమయంలో పిఠాపురంలో రాజకీయంగా లెక్కలు మారుతున్నాయి. టీడీపీ నేత వర్మ కు మద్దతు పెరుగుతోంది. ఇక, వర్మకు స్థానికుల నుంచి కొత్త డిమాండ్ వస్తోంది. ఈ పరిణామాలు ఆసక్తి కరంగా మారుతున్నాయి.

**అమలు కాని హామీ** : పిఠాపురం వర్మ. ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో అందరిలోనూ చర్చగా మారారు. పిఠాపురం లో పవన్ కోసం సీటు త్యాగం చేసిన వర్మకు నాడు ఎమ్మెల్సీ సీటు హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటే తొలి విడతలోనే ఎమ్మెల్సీ స్థానం ఇస్తామని చెప్పారు. ఇప్పటి వరకు ఆ హామీ అమలు కాలేదు. పవన్ గెలిచారు.. డిప్యూటీ సీఎం అయ్యారు. పవన్ సోదరుడు నాగబాబు సైతం ఎమ్మెల్సీ అయ్యారు.. త్వరలో మంత్రి కాబోతున్నారు. అదే తూర్పు గోదావరి జిల్లాకు చెంది న బీజేపీ నేత సోము వీర్రాజు సైతం ఎమ్మెల్సీ అయ్యారు. అయినా.. వర్మకు మాత్రం ఎమ్మెల్సీ గా అవకాశం రాలేదు.. ఎలాంటి పదవి దక్కలేదు. తాజాగా పిఠాపురంలో జనసేన సభలో నాగబాబు చేసిన వ్యాఖ్యలతో ఒక్క సారిగా వర్మకు నియోజకవర్గంలో మద్దతు పెరిగింది.

**మారుతున్న లెక్కలు** : పిఠాపురంలో జరుగుతున్న పరిణామాలతో డిప్యూటీ సీఎం పవన్ అలర్ట్ అయ్యారు. నియోజకవర్గం పైన స్పెషల్ ఫోకస్ పెట్టారు. నియోజకవర్గ పరిధిలో శాంతి భద్రతలతో పాటుగా డెవలప్ మెంట్ కార్యక్రమాల పైన తన కార్యాలయ సిబ్బందికి ప్రత్యేక ఆదేశాలు ఇచ్చారు. అయితే, అసలు వర్మకు ఇప్పటికే కూటమి ప్రభుత్వం ఏర్పడి పది నెలలు అవుతున్నా పదవి ఎందుకు రాలేదు. ఇప్పటికీ నియోజకవర్గం లో టీడీపీ - జనసేన మధ్య సంధాన కర్త పాత్రకే వర్మ పరిమితం అయ్యారు. వర్మ కు పదవి ఇస్తే పవన్ నియోజకవర్గంలో మరో పవర్ సెంటర్ అవుతుందనే కారణంతోనే దక్కటం లేదా అనే సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. వర్మ మాత్రం తాను చంద్రబాబు నాయకత్వంలోనే పని చేస్తానని.. నియోజకవర్గానికి సేవ చేయటమే తనకు అసలైన పదవి అని చెబుతున్నారు.

**వర్మ పోటీ చేయాలంటూ** : ఇటు వర్మ మద్దతు దారులు.. జనసేన వర్గీయుల మధ్య నియోజకవర్గంలో గ్యాప్ పెరుగుతోంది. తాజాగా గొల్లప్రోలు మండలంలో రెండు పార్టీల కేడర్ మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. అయితే, పవన్ తాను పిఠాపురం నుంచి పోటీ చేస్తానని ప్రకటించిన రోజున వర్మ మద్దతు దారులు టీడీపీ అధినేత చంద్రబాబు, లోకేష్ ను ఉద్దేశించి చేసిన అనుచిత వ్యాఖ్యలే ఇప్పటి వరకు పదవి రాక పోవటానికి కారణమనే చర్చ పార్టీలో ఉంది. ఇక, ఇప్పుడు తాజా రాజకీయ సమీకరణాల వేళ స్థానిక మహిళలు వర్మను వచ్చే ఎన్నికల్లో పోటీ చేయాలని కోరిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. వర్మ 2014లోనూ ఇదే నియోజకవర్గం నుంచి స్వతంత్ర అభ్యర్ధిగా గెలుపొందారు. ఇక, ఇప్పుడు వర్మకు నియోజకవర్గంలో పెరుగుతున్న మద్దతు.. తాజా పరిణామాలతో పిఠాపురం రాజకీయం ఆసక్తిని పెంచుతోంది.

# కొలికపూడి పై చంద్రబాబు సంచలన నిర్ణయం..!



అమరావతి : ఏపీ రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. టీడీపీ తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాస రావు వ్యవహారం పార్టీలో రచ్చగా మారుతోంది. వరుస వివాదాలతో కొలికపూడి పార్టీ నాయకత్వానికి సమస్యగా మారుతోంది. కొలికపూడి తీరు పైన పార్టీ కమిటీ నివేదిక చంద్రబాబు కు అంద చేసింది. పార్టీ అధినాయకత్వానికే కొలికపూడి అల్టిమేటం ఇవ్వటాన్ని సీరియస్ గా తీసుకుంటున్నారు. దీంతో, చంద్రబాబు నిర్ణయం పైన ఉత్కంఠ కొనసాగుతోంది.

రాజీనామా చేస్తారా : తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి డెడ్ లైన్ ముగిసింది. రమేశ్ రెడ్డి పైన 48 గంటల్లో చర్యలు తీసుకోకుంటే రాజీనామా చేస్తానని కొలికపూడి అల్టిమేటం జారి చేసారు. దీంతో, ఎమ్మెల్యే పార్టీ నాయకత్వానికే డెడ్ లైన్ విధించటాన్ని సీరియస్ గా తీసుకున్నారు. వరుస వివాదాలతో సమస్య గా మారుతున్నకొలికపూడి వ్యవహారం పైన పార్టీ కమిటీ ఏర్పాటు చేసింది. పార్టీకి సమస్యలు తీసకొస్తున్నారనే అభిప్రాయం కొలికపూడి పైన పార్టీలో కనిపిస్తోంది. పార్టీ విధానాలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారని గుర్రుగా ఉంది. తాజాగా స్థానిక టీడీపీ నేత రమేశ్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలని ఏకంగా అధిష్ఠానానికే అల్టిమేటం జారీ చేయడం సంచలనంగా మారింది.

కమిటీ నివేదిక : రమేశ్ రెడ్డి పైన చర్యలు తీసుకోకుంటే ఎమ్మెల్యేగా రాజీనామా చేస్తానని బెదిరించడాన్ని పార్టీ సీరియస్ గా తీసుకుంది. దీంతో, ఈ వ్యవహారం పైన ఎన్టీఆర్ పార్లమెంటు నియోజకవర్గ టీడీపీ అధ్యక్షుడు నెట్టెం రఘురాం, విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని, పార్టీ ప్రాంతీయ సమన్వయకర్త సత్యనారాయణరాజుతో ఓ కమిటీని ఏర్పాటు చేసింది. నియోజకవర్గంలో గత 10 నెలలుగా చోటుచేసుకున్న సంఘటనలపై సమగ్ర నివేదిక తెప్పించుకున్న పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు.. దానిని పార్టీ అధినేత చంద్రబాబుకు సమర్పించారు. కొలికిపూడిపై ఎలాంటి చర్య తీసుకోవాలో చంద్రబాబు నిర్ణయానికి వదిలేసారు. దీంతో, చంద్రబాబు ఇప్పుడు తీసుకునే నిర్ణయం పైన రాజకీయంగా ఉత్కంఠ కనిపిస్తోంది.

చంద్రబాబు సీరియస్ : అదే సమయంలో డెడ్ లైన్ పూర్తి కావటంతో కొలికపూడి రాజీనామా చేస్తారా లేదా అనేది చర్చగా మారింది. కొలికపూడి రాజీనామా చేస్తే మరో నేతకు నియోజకవర్గ బాధ్యతలు అప్పగించాలని పార్టీ భావిస్తోంది. రాజీనామా చేయకపోతే పార్టీ నిర్ణయం ఏంటనేది ఉగాది తరువాత ప్రకటించేలా ఆలోచన చేస్తున్నట్లు సమాచారం. అయితే, కొలికపూడి బహిరంగంగా పార్టీ నాయకత్వానికే అల్టిమేటం ఇవ్వటం పైన సీరియస్ యాక్షన్ తీసుకోకపోతే ప్రతికూల సంకేతాలు వెళ్తాయనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. దీంతో, కొలికపూడి ఇచ్చిన గడువు ముగిసిన తరువాత ఒకటి, రెండు రోజులు వేచి చూసి నిర్ణయం ప్రకటించేందుకు సిద్దం అవుతున్నట్లు సమాచారం.

# అభిమానించడంలో ఓ మెట్టు పైకెక్కిన పవన్



అమరావతి : నేడు- తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక దినోత్సవం. 1982 మార్చి 29వ తేదీన పురుడుపోసుకుందీ పార్టీ. 42 సంవత్సరాలను పూర్తి చేసుకుంది. 43వ సంవత్సరంలోకి అడుగుపెట్టింది. సమాజమే దేవాలయం.. ప్రజలే దేవుళ్ల అనే నినాదంతో ఆవిర్భవించింది.43 సంవత్సరాల కిందట ఇదే రోజున ఎన్టీ రామారావు ఈ పార్టీని స్థాపించారు. ఆ మరుసటి ఏడాదే తిరుగులేని ఆధిక్యతతో ప్రభుత్వాన్ని నెలకొల్పగలి గారు. తన ప్రస్థానంలో ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొంది టీడీపీ. ఎత్తుపల్లాలను చవి చూసింది. దిగ్విజయాలు, ఘోర పరాజయాలనూ అందుకుంది.పలు సంక్షోభా లను అవలీలగా అధిగమిస్తూ రాష్ట్ర, దేశ రాజకీయాల్లో తనకంటూ ఓ బ్రాండ్‌ను సృష్టించుకోగలిగింది. 2019 నాటి ఎన్నికల్లో 23 సీట్లకే పరిమితమైనప్పటికీ- బౌన్స్ బ్యాక్ కాగలిగింది. గత ఏడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో జనసేన, భారతీయ జనతా పార్టీతో పొత్తు పెట్టుకుని 164 స్థానాల్లో జయకేతనాన్ని ఎగురవేసిం ది.పార్టీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి రాజకీయ చాణక్యానికి ఈ ఎన్నికలు అద్దం పట్టాయి. బీజేపీ సారథ్యంలో కేంద్రంలో ఎన్డీఏ కూటమి అధికారంలో ఉందంటే దానికి ప్రధాన కారణం.. తెలుగుదేశం పార్టీనే. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి అవసరమైన మేజిక్ ఫిగర్‌ను అందుకోలేకపోయిన ఎన్డీఏ కూటమికి 16 లోక్‌సభ స్థానాలతో పట్టం దక్కేలా చేయగలిగింది.పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని చంద్రబాబు, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేష్, రాష్ట్ర శాఖ అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్‌కు అభినందనలు తెలియజేశారు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్. టీడీపీని ప్రజల గొంతుకగా అభివర్ణిం చారాయన. తన అభిమానాన్ని చాటుకు న్నారు.1982లో ఉమ్మడి ఏపీలో ప్రత్యామ్నాయ రాజకీయ వేదికగా, ప్రజల గొంతుకగా తెలుగుదేశం వ్యవస్థాపకుడు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు గారు స్థాపించిన తెలుగుదేశం పార్టీ 42 ఏళ్ల ప్రస్థానం పూర్తి చేసుకుని 43వ సంవత్సరం లోకి అడుగు పెట్టడం ఆనందంగా ఉందని అన్నారు.నాటి నుండి నేటి వరకు ఎన్నో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుడుతూ, జాతీయ రాజకీయాల్లో కీలక శక్తిగా ఎదిగి, ప్రజల పక్షాన నిలిచిందని పవన్ కల్యాణ్ పేర్కొ న్నారు. 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు, జాతీయ కార్యదర్శి నారా లోకేష్, రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలకు 43వ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తోన్నానని పవన్ కల్యాణ్ చెప్పారు. భవిష్యత్తులో మరింత నిబద్ధతతో ప్రజల పక్షాన నిలబడాలని, మరిన్ని విజయాను అందుకోవాలని ఆకాంక్షిస్తున్నానని అన్నారు.

# Powerful 7.7 Magnitude Earthquake Hits Myanmar and Bangkok

Myanmar experienced a significant seismic event on March 28 when a 7.7 magnitude earthquake, as reported by the United States Geological Survey (USGS), struck the country. The tremors, lasting over five minutes, were felt strongly during the noon hours. This seismic activity also affected Bangkok, where the earthquake's magnitude was slightly lower at 7.3. The force of the quake caused several buildings to collapse, leading to extensive property damage and widespread panic among the population. Many residents, fearing for their safety, evacuated their homes to seek refuge from the potential aftermath of the quake.The initial quake was followed by another measuring 6.4 on the Richter scale, compounding the distress in the region. In Thailand's capital, Bangkok, the tremors were felt with equal intensity, leading to significant structural damage. The collapse of the Ava Bridge in Mandalay, a recognizable landmark in Myanmar, into the Irrawaddy River, underscored the quake's severity. The destruction didn't end there; numerous buildings succumbed to the quake's power, leaving rubble in their wake.The earthquake's epicenter was pinpointed approximately 50 kilometers east of Moniwa city in Myanmar. The National Center for Seismology provided details indicating the quake occurred at a depth of 10 kilometers around 11:50 am. This geological event didn't just leave physical destruction but also instilled fear and uncertainty among the affected populations, prompting urgent responses from



emergency services and humanitarian assistance.Social media platforms were flooded with immediate reactions to the earthquake. Pictures and videos shared online showed the extent of the damage in Bangkok, Thailand, and other impacted areas. Official reports from agencies like ANI and UrgentAlertNews, as well as posts from individuals, helped to convey the magnitude of the disaster as it unfolded.This earthquake serves as a stark reminder of the unpredictable nature of natural disasters and the importance of preparedness and resilient infrastructure to mitigate their impacts. As recovery efforts begin, the focus will also shift towards rebuilding the affected communities and learning from this event to better withstand similar challenges in the future.

# India's Immigration and Foreigners Bill, 2025: A Landmark Overhaul



As the world grapples with the complexities of immigration, India takes a decisive step with the introduction of the Immigration and Foreigners Bill, 2025, which aims to overhaul its immigration policies. Passed in the Lok Sabha, the bill, presented by Union Home Minister Amir Shah, marks a significant move towards regulating the entry and stay of foreigners in the country. This legislation signifies India's commitment to ensuring a structured immigration process, mirroring global trends where countries are tightening their immigration rules.This new bill introduces a comprehensive framework to manage immigration effectively. It proposes the creation of a Bureau of Immigration, which will be responsible for the oversight of visa issuance and the monitoring of entry procedures into India. In a bid to organize the inflow of foreigners, the bill categorizes them into six distinct groups: tourists, students, skilled workers, business visitors, refugees, and illegal immigrants. This classification aims to streamline the visa process, making it more transparent and efficient for individuals wishing to enter India.Under the stipulations of the bill, it's mandatory for all visitors to obtain a visa prior to their arrival in India, equipped with the necessary documentation. The legislation takes a stern stance against illegal immigration, imposing a hefty fine of up to Rs 5 lakh and a potential jail term of five years for those found guilty of entering the country without proper authorization. Moreover, individuals caught with counterfeit visas or passports could face even harsher penalties, including a fine of Rs 10 lakh and up to seven years in prison.The passage of the Immigration and Foreigners Bill, 2025, in the Lok Sabha marks just the beginning of its journey into becoming law. It now awaits critical examination and approval by the Rajya Sabha, followed by the president's endorsement. This process, inherently lengthy and detailed, lacks a definitive timeline for the bill's enactment. However, once implemented, it promises to bring about a significant transformation in how India manages its immigration policies, aligning with the stringent measures adopted by countries like the United States under President Donald Trump. Trump's administration has notably intensified efforts to curb illegal immigration, employing various measures to expel immigrants from the U.S.This legislative initiative by India reflects a growing global consensus on the need for robust immigration policies. It not only aims to protect the nation's borders but also ensures that immigration is conducted in an orderly and lawful manner. By categorizing immigrants and imposing strict penalties on illegal entry and fraudulent documentation, India is positioning itself as a country that values the rule of law and the integrity of its immigration system. The world will be watching closely as India moves forward with this landmark piece of legislation, which could set a precedent for other nations grappling with similar challenges.

# Stricter Immigration Measures and Delays Following Executive Order

The recent executive order, "One Voice for America's Foreign Relations," authorized on February 12, 2025, has introduced a series of stringent immigration measures, including a requirement for interviews in all cases without exceptions and a clampdown on visa interview waivers. These changes have significantly increased processing times for various visas, with reports indicating durations stretching between 17 to 23 months. The mandate has caused considerable distress among those seeking to bring their spouses to the U.S., compelling some to consider tourist visas as a quicker alternative despite the high risk of rejection.In response to the executive order, the U.S. Citizenship and Immigration Services (USCIS) declared a hiring freeze two days later, on February 14, exacerbating the situation by limiting the staff available to process applications. This decision has contributed to a growing backlog of cases, putting additional strain on a system already criticized for its inefficiency. The tightening of policies around visa interview waivers, announced on February 18, has further complicated the process, making it almost impossible for applicants to bypass in-person interviews.The shift towards more rigid immigration controls reflects the administration's broader foreign policy stance, granting the Secretary of State substantial authority to enforce these policies. This move has particularly impacted families attempting to secure Green Cards for their spouses, confronting them with a more challenging and prolonged process. The extended delays and increased bureaucratic hurdles have left many feeling helpless and frustrated.People looking for alternative pathways, such as the K-3 visa, which is designed for spouses of U.S. citizens to enter the U.S. while awaiting approval of their immigrant visa petition, find themselves facing a chaotic system with diminishing chances of expedited processing. The hope for a faster reunification process through such visas is dwindling in the face of the current administrative chaos. Despite the growing outcry from affected families and individuals, the administration, led by Trump, appears to remain indifferent to the hardships these policies are causing. The government's stance has




..not only disregarded the concerns of immigrants but has actively increased the bureaucratic challenges they face, underscoring a deliberate effort to impose stricter immigration controls.This executive order and the subsequent policy changes have stirred significant controversy, with many criticizing the administration for exacerbating an already difficult immigration process. The implications of these measures have been far-reaching, affecting countless families and individuals who seek nothing more than to reunite with their loved ones or pursue opportunities in the U.S. The increase in processing times, alongside the additional requirements and restrictions, highlights a system under strain, struggling to balance security concerns with the genuine needs of immigrants.

# Most Powerful People In India: What's Revanth Reddy Rank?

The chief minister of Telangana Revanth Reddy has a very strong and commanding presence in the South Indian political scenario. This was evident when he received good priority at the JAC meeting that happened in Chennai under the leadership of DMK.Coming to the topic now, a new list has been compiled to identify the powerful and most influential people in India and here's the data from same.Suresh was compiled by other than leading Indian publication Indian express, and it had some pretty strong projections on this list.The list obviously ranked Prime Minister Narendra Modi at the number one position, which is understandable, considering the kind of position that he holds. Union home Minister Amit Shah is on the second position in the list while Jai Shankar is on third.Coming to Revanth Reddy has been ranked at 28th position on this list, which is much better when compared to the 39th position that he held last year. He has improved his ranking by 11 positions in a span of a year.Andhra Pradesh chief minister Chandrabadu Naidu has been ranked 14th on this list.RSS chief Bhagawat is ranked in fourth position and it is followed by finance Minister Nirmala Sita Raman at fifth. Incidentally, Indian Congress Chief Rahul Gandhi confined to 9th position on this list behind Railway minister, Ashwini Vaishnav. Reliance president, Mukesh Ambani is ranked 10th.



రాయల్ జర్నలిజం ROYAL JOURNLISAM

# Trump Shuts Down USAID, Halting Global Aid Operations

President Donald Trump has made the decision to shut down the US Agency for International Development (USAID), which is recognized as the largest aid organization worldwide. This move comes after the administration had previously laid off a significant number of the agency's workforce. Trump has now declared that the remaining positions at USAID will be terminated, effectively closing the agency's operations across the globe. Despite this, Trump has committed to providing aid to Myanmar following a severe earthquake, highlighting this as an exception to the agency's closure. It has been reported that employees received emails indicating the phasing out of non-essential roles by the end of September, in compliance with legal protocols.USAID's role in offering humanitarian aid, financial support, and security assistance to over 120 countries has been a cornerstone of its operations. The agency's closure raises alarm among experts in humanitarian aid concerning the repercussions of ending services that have been instrumental for over six decades in saving lives worldwide. The decision to cease USAID's operations comes amidst the termination of thousands of positions both within the United States and internationally, signaling a significant shift in U.S. foreign aid policy.Secretary of State Mark Rubio disclosed that a substantial reduction in USAID's programs is underway, with 83% of its initiatives being terminated. Rubio highlighted the cancellation of 5,200 contracts, acknowledging the billions of dollars invested yet pointing out the lack of desired outcomes from these investments. "Despite investing billions of dollars, we have witnessed no positive outcomes, and, in some cases, even negative consequences. Nonetheless, American national interests are paramount. I extend my gratitude to the 'DOGE' staff for their tireless



efforts in these reforms," Rubio expressed, indicating a strategic pivot in how the U.S. approaches international aid.The ramifications of the Trump administration's policy have been felt widely, with Elon Musk, CEO of DOGE, a company committed to reducing governmental expenditure, playing a key role in the layoffs at USAID. Musk has previously criticized USAID for inefficient spending and alleged criminal activities, which has contributed to the decision to halt its funding. This move has created a climate of uncertainty and fear among the agency's remaining workforce, as they face the prospect of imminent job loss.In conclusion, the closure of USAID marks a transformative moment in U.S. foreign aid strategy, reflecting a broader reevaluation of international spending and aid effectiveness. The termination of the agency's operations and the significant cutback of its programs signify a pivotal shift towards prioritizing national interests and scrutinizing the impact of overseas investments. As the globe responds to this change, the future of U.S. humanitarian aid and its global influence remains to be seen.

# Tragic Fire at Annapurna Girls Hostel: Panic and Failed Escape Attempt



A tragic event unfolded at the Annapurna Girls Hostel in Greater Noida's Knowledge Park-3 area when a fire erupted on Thursday evening. The blaze, which was reportedly ignited by an explosion from an air conditioner compressor, quickly spread, causing panic among the resident students. As flames engulfed the hostel, students scrambled to find safety, leading to a distressing scenario where some found themselves trapped.In a desperate bid for escape, a video that has since gone viral captures a harrowing moment where two girls are seen stranded on a balcony, facing the terrifying prospect of being caught in the fire. With no immediate rescue in sight, they made a fraught decision to attempt an escape on their own. The footage reveals a failed attempt to use a ladder for their rescue, which fell short, leaving them with no choice but to try and climb down.The video's circulation online has sparked a mix of reactions, with many viewing it merely as another viral clip, overlooking the grave reality of the incident. This highlights a concerning desensitization towards serious events and a lack of awareness about fire safety. The incident not only showcases the perilous situation faced by the students but also brings to light the casual manner in which such grave events are sometimes received by the public.The first girl's attempt to descend resulted in a harrowing fall, as she lost her grip and suffered a severe impact. It's feared that she sustained significant injuries, including a possible broken jaw. In contrast, the second girl took a more cautious approach, using an air conditioning unit to aid her descent, which allowed her to reach safety unharmed.The stark contrast in outcomes between the two girls' escape attempts underscores the critical importance of remaining calm during emergencies. The impulsive decision to jump, driven by panic, starkly highlights the dire consequences of hastily made choices in life-threatening situations. This event serves as a grim reminder of the importance of evaluating the safest options for escape rather than succumbing to panic, which can exacerbate the danger and lead to severe injuries.Firefighting teams were eventually able to bring the fire under control, and investigations are underway to determine if the hostel was equipped with adequate fire safety measures. The incident has raised serious questions about the hostel's preparedness for such emergencies and whether more could have been done to prevent the blaze or to ensure a safer evacuation for its residents.This distressing incident at Annapurna Girls Hostel is a sobering reminder of the paramount importance of fire safety and the need for rigorous enforcement of fire safety regulations, especially in residential buildings. It is crucial for authorities to scrutinize existing safety protocols and to educate the public on emergency response strategies to minimize the risk of such tragedies in the future.

# UK MP Speaks About Jallianwala Bagh and asks to apologise to India



The historically infamous Jallian wala Bagh incident, which killed several Indians during the early freedom movement is scripted in the history of Indian books. The kind of massacre that was created by the British Empire, then is still fresh in the minds of the Indian population. Interes tingly enough. This point came to discussion at the United Kingdom, Parliament as MP Bob Blackman spoke about it and urged The British government to apologise to India on this matter. UK MP Bob Blackman recently urged the British government to issue a formal apology for the Jallianwala Bagh massacre of April 13, 1919. He described how British troops, under General Dyer's command, fired on a peaceful gathering in Amritsar, killing around 1,500 people and injuring 1,200. While General Dyer was later disgraced, Blackman emphasized that the massacre remains a dark chapter in British colonial history.In 2019, then-Prime Minister Theresa May called it a "shameful scar" but did not formally apologize. Blackman pressed for an official apology, especially with the massacre's anniversary approaching. Despite previous expressions of regret, UK governments have hesitated due to potential legal and financial implications.The Jallianwala Bagh massacre remains a painful memory in British-Indian history. Blackman's appeal aligns with longstanding demands for an apology, highlighting the need to acknowledge historical injustices and foster reconciliation between the two nations.

# US Warns International Students Over Anti-Racist Activism

International students in the US who have taken part in campus protests or shared anti-racist content on social media are now facing warnings from the US Department of State. These students have been informed through emails that their visa has been revoked and are being asked to voluntarily depart from the country. This move could potentially include some Indian students and has sparked concerns over the restrictions on freedom of expression and the impact of online activities. The Bureau of Consular Affairs Visa has been actively sending out these notices, which state that the revocation is in accordance with Section 221(i) of the United States Immigration and Nationality Act.The emails further detail that information regarding the revocation has been shared with officials overseeing the Student Exchange Visitor Program, who may then inform the educational institutions of the students affected. This clampdown has caused unrest among international students, fearing immediate deportation and future bans from studying in the US. The US authorities are reportedly examining the social media profiles of students engaged in anti-racist endeavors, indicating a significant scrutiny over their online presence.Moreover, the US Department of State has highlighted the serious repercussions of remaining in the country without a valid visa. Students found without proper authorization could face detention and be denied entry into the US in the future. To facilitate the departure of those who have received these warnings, the department advises the use of the CBP Home app for arranging their return to their home countries.The decision to issue these warnings was reportedly made after a meeting between the US Department of State and consular officials, as per international media. This has led to widespread anxiety among the international student community, who now worry about the consequences of their involvement in social justice activities and the broader implications for their academic and professional futures in the US.In light of these developments, it's essential for students and the international community to remain informed and cautious about their online and offline activities, given the potential impact on their visa status and ability to study in the United States.












# సీఎస్కే అలా చేయకపోతే ఇక కష్టమే!: అంబటి రాయుడు



ఐపీఎల్ 2025లో భాగంగా చెన్నై చెపాక్ స్టేడియం వేదికగా జరిగిన మ్యాచులో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుపై దారుణంగా ఓడిపోయింది చెన్నై సూపర్ కింగ్స్. సొంత గడ్డపైనే పేలవ ప్రదర్శన చేసి ఓడిపోవడంతో సీఎస్కేను తీవ్రంగా విమర్శిస్తున్నారు క్రికెట్ అభిమానులు. సోషల్ మీడియా వేదికగా చెన్నై జట్టును, ధోనీని ఫుల్ ట్రోలింగ్ చేస్తున్నారు. అస్సలు వదలకుండా ఓ ఆటాడేసుకుంటున్నారు. మాజీ క్రికెటర్లు కూడా జట్టు చేసిన తప్పిదాలను వివరిస్తూ.. విమర్శల వర్షం కురిపిస్తున్నారు.

**ప్లే ఆఫ్స్ రేసులో నిలవాలంటే...**

ఈ క్రమంలోనే సీఎస్కే మాజీ బ్యాటర్ అంబటి రాయుడు తన ప్రియమైన సీఎస్తే జట్టుకు కాస్త చురకలు అంటించాడు. సీఎస్కే జట్టు ప్రస్తుత మిడిలార్డర్ బలంగా లేదని విమర్శించాడు. ప్లే ఆఫ్స్ రేసులో నిలవాలంటే మిడిలార్డర్ లో కొన్ని మార్పులు చేయాల్సిందేనని సూచించాడు.

**అది మంచిది కాదు...**

"ప్రస్తుతం CSK మిడిల్ ఆర్డర్ అంత బలంగా లేదు. దాంతో జట్టును నెట్టుకు రావడం కష్టం. మంచి బౌలింగ్ ప్రదర్శన చేసినప్పటికీ, అలానే మంచి స్కోర్ సాధించడం కోసం ఉత్తమైన బ్యాటర్లను ఆ స్థానాల్లో ఆడించాలి. రుతురాజ్ కచ్చితంగా ఓపెనింగ్ చేయాలి. అలాగే రవీంద్ర జడేజా బ్యాటింగ్ ఆర్డర్ మార్చాలి. కాస్త పైకి తీసుకురావాలి. ధోనీని లోయర్ ఆర్డర్ లో అంత చివరికి పంపించడం సరైనది కాదు. %జూఖ%కు ఇది పెద్ద సవాల్. పైగా వాళ్లు స్పిన్ బౌలింగ్‌ను కూడా సరిగా ఎదుర్కోవడం లేదు. ఇది ఆ జట్టుకు పెద్ద సమస్యగా కనిపిస్తోంది," అని అంబాటి రాయుడు మ్యాచ్ అనంతరం సీఎస్కే ఓటమిపై మాట్లాడాడు.

**అది సరైనది కాదు...**

రాబిన్ ఉతప్ప మాట్లాడుతూ.. "రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఇది కీలక విజయం. చెపాక్ స్టేడియంలో విజయం సాధించడం ఆ జట్టుకు మరింత ఉత్సాహంతో పాటు బలాన్ని ఇస్తుంది.ధోనీ నెం.9వ స్థానంలో రావడం సరైనది కాదు. కాస్త ముందుగా వచ్చి ఉంటే విజయం సాధించే అవకాశం ఉంటుంది. కనీసం నెట్‌రన్‌రేట్‌ను అయినా మెరుగు పర్చుకోవచ్చు." అని అన్నాడు. ఇర్ఫాన్ పఠాన్ మాట్లాడుతూ.. "మహీ 9వ నెం.లో బ్యాటింగ్‌కు దిగడం సరిగ్గా అనిపించలేదు. జట్టు తీసుకున్న నిర్ణయం సరిగ్గా లేదు. ఇలా చేస్తే సీఎస్కేకు ఎటువంటి ప్రయోజనం కలుగదు" అని పేర్కొన్నాడు.

# సీఎస్కేపై చరిత్ర సృష్టించిన విరాట్ కోహ్లీ !

దాదాపు 17 ఏళ్ల తర్వాత రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఎంఏ చిదంబరం(చెపాక్) స్టేడియంలో చెన్నై సూపర్ కింగ్స్ ను ఓడించింది. 2008 తర్వాత ఆర్సీబీ ఈ ఘనతను సాధించింది. మార్చి 28న జరిగిన ఈ మ్యాచ్‌లో ఆర్సీబీ మాజీ కెప్టెన్, రన్ మెషీన్ విరాట్ కోహ్లీ 30 బంతుల్లో 31 పరుగులు చేశాడు. చెపాక్ స్టేడియంలో విరాట్ చాలా నెమ్మదిగా ఇన్నింగ్స్ ఆడాడు. అయినప్పటికీ విరాట్ తన పేరు మీద కీలక రికార్డును సృష్టించాడు.రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ ఇండియన్ ప్రీమియర్ లీగ్ చరిత్రలో చిరకాల ప్రత్యర్థి చెన్నై సూపర్ కింగ్స్‌పై అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా నిలిచాడు. మార్చి 28న చెపాక్ స్టేడియంలో సీఎస్కేతో జరిగిన ఆర్సీబీ మ్యాచ్ లో విరాట్ కోహ్లీ ఈ రికార్డును సాధించాడు. ఈ విషయంలో భారత మాజీ క్రికెట్ శిఖర్ ధావన్ ను అధిగమించాడు. ఈ కీలక మ్యాచ్‌కు ముందు సీఎస్కేపై 1057 పరుగులు చేసి శిఖర్ ధావన్ కంటే విరాట్ కోహ్లీ కేవలం నాలుగు మాత్రమే వెనుకబడి ఉన్నాడు. అయితే ఇప్పుడు విరాట్ కోహ్లీ శిఖర్ ధావన్‌ను అధిగమించాడు. విరాట్ కోహ్లీ సీఎస్కేపై 1083 పరుగులు చేశాడు. ఐపీఎల్ లో ఇప్పటివరకు చెన్నైపై ఎవరూ ఇన్ని పరుగులు చేయలేదు.ఈ ప్రత్యేక జాబితాలో విరాట్ కోహ్లీ, శిఖర్ ధావన్‌లతో పాటు భారత కెప్టెన్, ముంబై ఇండియన్స్ స్టార్ బ్యాటర్ రోహిత్ శర్మ కూడా ఉన్నాడు. హిట్ మ్యాన్ రోహిత్ శర్మ సీఎస్కేపై 896 పరుగులు చేశాడు. రోహిత్ శర్మ ఈ జాబితాలో మూడో స్థానంలో ఉన్నాడు. రోహిత్ తర్వాత డేవిడ్ వార్నర్ 696 పరుగులతో నాలుగో స్థానంలో ఉండగా.. వెస్టిండీస్ డాషింగ్ బ్యాట్స్‌మన్ కీరన్ పొలార్డ్ 583 పరుగులతో ఐదో స్థానంలో ఉన్నాడు. టాప్ సిక్స్?లో చివరి పేరు కేఎల్ రాహుల్.. అతను సీఎస్కేపై 553 పరుగులు చేశాడు.కెప్టెన్ రజత్ పాటిదార్ అర్థ సెంచరీ, క్రమశిక్షణ బౌలింగ్ ప్రదర్శనతో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు.. చెన్నై సూపర్ కింగ్స్ కంచుకోట అయిన చెపాక్‌లో ఓడించింది. శుక్రవారం జరిగిన ఈ మ్యాచ్‌లో ఆర్సీబీ 50 పరుగుల తేడాతో సీఎస్కేపై విజయం సాధించింది. ఆర్సీబీ ఏడు వికెట్లకు 196 పరుగులు చేయగా.. ఐదుసార్లు ఛాంపియన్స్ అయిన చెన్నై సూపర్ కింగ్స్ 8 వికెట్లకు 146 పరుగులు మాత్రమే చేయగలిగింది.

# మూవీ రివ్యూ : రాబిన్ హుడ్

**నటీనటులు: నితిన్-శ్రీలీల-దేవ్ దత్త నాగె-రాజేంద్ర ప్రసాద్-షైన్ టామ్ చాకో- వెన్నెల కిషోర్-సిజ్జు-శుభలేఖ సుధాకర్ తదితరులు**

**సంగీతం: జి.వి.ప్రకాష్ కుమార్**

**ఛాయాగ్రహణం: సాయి శ్రీరామ్**

**నిర్మాతలు: రవిశంకర్ యలమంచిలి-నవీన్ ఎర్నేని**

**రచన-దర్శకత్వం: వెంకీ కుడుముల**




**'భీష్మ' చిత్రంతో మెప్పించిన జోడీ నితిన్-వెంకీ కుడుముల. మళ్లీ వీరి కలయికలో తెరకెక్కిన చిత్రం.. రాబిన్ హుడ్. మైత్రి మూవీ మేకర్స్ నిర్మాణంలో తెరకెక్కిన ఈ చిత్రం.. ఈ రోజే ప్రేక్షకుల ముందుకు వచ్చింది. దీని విశేషాలేంటో చూద్దాం పదండి.**

**కథ:** రామ్ (నితిన్) ఒక అనాథ. తాను ఉంటున్న అనాథ శరాణలయానికి డబ్బుల సమస్య రావడంతో చిన్నతనంలోనే దొంగతనాలు చేయడం మొదలుపెడతాడు. బడా బాబుల ఇళ్లలో డబ్బులు దోచుకుని తన లాంటి అనాథల కడుపు నింపుతుంటాడు. దీంతో తన పేరు రాబిన్ హుడ్ గా మారుతుంది. ఐతే విక్టర్ (షైన్ టామ్ చాకో) అనే పోలీస్ అధికారి తన మీద స్పెషల్ ఫోకస్ పెట్టడంతో రాబిన్ హుడ్ అప్రమత్తం అవుతాడు. కొన్నాళ్లు దొంగతనాలు మానేసి.. సెక్యూరిటీ ఏజెంట్ పనికి కుదురుతాడు. ఆస్ట్రేలియాలో ఒక పెద్ద కంపెనీ యజమాని తనయురాలైన నీరా వాసుదేవ్ (శ్రీలీల) ఇండియాకు వచ్చి వెళ్తుంటే.. ఆమె రక్షణ బాధ్యతలను రాబిన్ హుడ్ చేపడతాడు. ఐతే ఆమెను పనిగట్టుకుని రుద్రకొండ అనే ఊరికి రప్పిస్తుంది ఒక డాన్ గ్యాంగ్. మరి ఆ గ్యాంగ్ లక్ష్యం ఏంటి.. వారి నుంచి రాబిన్ హుడ్ ఆమెను కాపాడాడా.. ఈ ప్రశ్నలకు తెర మీదే సమాధానం తెలుసుకోవాలి.

**కథనం-విశ్లేషణ:** ఛలో.. భీష్మ చిత్రాలతో రచయితగా-దర్శకుడిగా బలమైన ముద్రే వేశాడు యువ దర్శకుడు వెంకీ కుడుముల. ఆ రెండు చిత్రాలకు ప్రధాన ఆకర్షణ ఎంటర్టైన్మెంటే. తన గురువు త్రివిక్రమ్ శ్రీనివాస్ స్టయిల్లోనే వన్ లైనర్స్.. పంచు డైలాగులతో సటిల్ గా కామెడీ పండిస్తూనే మరోవైపు స్టోరీల్లో చిన్న చిన్న ట్విస్టులతో ప్రేక్షకులను మెప్పించాడు వెంకీ. 'రాబిన్ హుడ్' ప్రోమోలు చూసినా కామెడీకి ఢోకా లేనట్లే కనిపించింది. ఇక ఈ సినిమా ప్రమోషనల్ వీడియోల్లో ఫన్ చూస్తే సినిమాలో ఇంకెంత వినోదం ఉంటుందో అనుకున్నారు ప్రేక్షకులు. ఐతే కామెడీ పరంగా 'రాబిన్ హుడ్' నిరాశ పరచని సినిమానే. మరీ పేలిపోయే కామెడీ అని చెప్పలేం కానీ.. ప్రేక్షకులు అక్కడక్కడా బాగానే నవ్వుకుంటారు. కానీ కేవలం కామెడీ మీదే ఆధారపడి సినిమాలు నడవవు కదా? కథలో విషయం ఉండాలి. కొత్త సీన్లు పడాలి. అక్కడే 'రాబిన్ హుడ్' నిరాశ పరుస్తుంది. కామెడీ మీదే ఫోకస్ పెట్టిన వెంకీ.. కథ పరంగా ఎన్నో సినిమాల్లో చూసిన రొటీన్ టెంప్లేట్ ఫాలో అయిపోవడంతో ఆ విషయంలో నిరాశ తప్పదు. సినిమా ఏదో అలా టైంపాస్ అయితే అయిపోతుంది కానీ.. బలమైన ఇంపాక్ట్ వేయలేకపోయింది. కామెడీ కోసం ఒకసారి చూడ్డానికి మాత్రం ఢోకా లేని సినిమా ఇది.

'రాబిన్ హుడ్'లో హీరోయిన్ ఒక పది రోజులు ఆస్ట్రేలియా నుంచి ఇండియాకు వచ్చి వెళ్లాలనుకుంటుంది. కానీ ఆమె సెక్యూరిటీ గురించి తండ్రికి భయం ఉంటుంది. అప్పుడతడి అసిస్టెంట్ ఆమె సెక్యూరిటీ చూసుకునే బాధ్యతను ఒక ఏజెన్సీకి అప్పగించాలనుకుంటాడు. దీని కోసం గూగుల్ ను ఆశ్రయిస్తాడు. అందులో 'నంబర్ వన్ సెక్యూరిటీ ఏజెన్సీ ఇన్ ఇండియా' అని కొడితే.. అక్కడ కనిపించే కంపెనీకి వెంటనే లక్ష డాలర్లు పంపి వెంటనే డీల్ ఓకే చేసేస్తాడు. ఇంతకీ అతను డీల్ కంపెనీ పేరేంటో తెలుసా? 'నంబర్ వన్ సెక్యూరిటీ ఏజెన్సీ'. దానికో డొక్కు ఆఫీస్. అందులో నలుగురు ముసలి సెక్యూరిటీ గార్డులు ఉంటారు. ఐతే లాజిక్స్ ప్రకారం చూస్తే ఒక బిలియనీర్ కూతురి సెక్యూరిటీ బాధ్యతను ఇలా అప్పగించడం సిల్లీగా అనిపించొచ్చు. కానీ ఈ సీన్ తెరపై చూసినపుడు ఫన్నీగా అనిపిస్తుంది. నవ్వుకుంటాం. 'రాబిన్ హుడ్'లో ఇలా ఇల్లాజికల్ గా అనిపించే.. 'క్రింజ్' ఫీల్ కలిగించే కామెడీ సీన్లు-డైలాగులు చాలానే ఉన్నాయి. అయినా సరే అవి నవ్విస్తాయి. టైంపాస్ చేయిస్తాయి. సినిమాకు ఆకర్షణ కామెడీయే.

కామెడీ ప్రధానంగా సాగే సినిమాల్లో కథ గురించి ఎక్కువ ఆశించలేం. కానీ ఎంతో కొంత అయినా అది ఎంగేజ్ చేయాలి. ఈ విషయంలో 'రాబిన్ హుడ్' మరీ లైట్ అనిపిస్తుంది. ఒక ఊరిని చెరబట్టే విలన్.. ఫారిన్ నుంచి వచ్చి అతడి వలలో చిక్కునే హీరోయిన్.. ఆమెకు రక్షకుడిగా మారే హీరో.. ఇలా ఒక రొటీన్ టెంప్లేట్లో సాగిపోతాయి ఇందులో పాత్రలు. హీరో-విలన్ ఎత్తులు పైఎత్తులు అన్నీ కూడా సాధారణంగా అనిపిస్తాయి. ప్రథమార్ధంలో కామెడీ ప్రధానంగా సాగే సీన్ల వరకు 'రాబిన్ హుడ్' బాగానే ఎంగేజ్ చేస్తుంది. కానీ విలన్ పాత్ర పరిచయం దగ్గర్నుంచి ఒక మూస ధోరణిలో సాగుతుంది. విలన్ చేసే గంజాయి వ్యాపారం తాలూకు వ్యవహారం కూడా ఏమంత ఆసక్తి రేకెత్తించదు. హీరో హీరోయిన్లు విలన్ ఊరిలో అడుగు పెట్టే దగ్గర్నుంచి 'రాబిన్ హుడ్' గ్రాఫ్ తగ్గుతూ వెళ్తుంది. విలన్.. తన గ్యాంగును లుక్స్ పరంగా భయంకరంగా చూపించారు కానీ.. వాళ్ల క్యారెక్టర్లు సిల్లీగా అనిపిస్తాయి. ఎక్కడా సీరియస్ గా తీసుకోలేని విధంగా విలేజ్ ఎపిసోడ్స్ నడుస్తాయి. ఐతే మధ్య మధ్యలో రాజేంద్ర ప్రసాద్-వెన్నెల కిషోర్ లను రంగంలోకి దించి కామెడీ డోస్ ఇవ్వడం ద్వారా సినిమా మరీ బోర్ కొట్టకుండా చూసుకున్నాడు దర్శకుడు. 'అదిదా సర్ప్రైజు' పాట యువతనకు ఆకట్టుకుంటుంది. ఆఖర్లో డేవిడ్ వార్నర్ వచ్చి కొంత హుషారు తెచ్చాడు. కేవలం కామెడీ కోసమే అయితే 'రాబిన్ హుడ్'పై ఒక లుక్ వేయొచ్చు. అంతకుమించి ఆశిస్తే కష్టమే.

**నటీనటులు:** నితిన్ రాబిన్ హుడ్ పాత్రకు సరిపోయాడు. ఎప్పట్లాగే తన లుక్ బావుంది. వయసు పెరుగుతున్నా ఇంకా యూత్ ఫుల్ గా కనిపిస్తున్నాడు. నితిన్ ఎక్కువ హడావిడి పడకుండా కూల్ గా నటించాడు. శ్రీలీల తన గ్లామర్ తో ఆకట్టుకుంది. త్రివిక్రమ్ సినిమాల్లో హీరోయిన్ తరహాలో తెలివి తక్కువ అమ్మాయి పాత్రలో కనిపించిన శ్రీలీల కామెడీ బాగానే చేసింది. అంతకు మించి విశేషంగా చెప్పుకునేలా తన పాత్ర.. నటన లేవు. విలన్ పాత్రలో దేవ్ దత్తా సాగే చూడ్డానికి భయం గొల్పేలా కనిపించాడు. తన పెర్ఫార్మెన్స్ ఓకే. మలయాళ నటుడు లాల్ ముఖ్య పాత్రలో రాణించాడు. వెన్నెల కిషోర్.. రాజేంద్ర ప్రసాద్ బాగానే నవ్వించారు. డేవిడ్ వార్నర్ క్యామియో బావుంది. మిగతా ఆర్టిస్టులు మామూలే.

**సాంకేతిక వర్గం:** 'రాబిన్ హుడ్'కు సాంకేతిక హంగులు బాగానే కుదిరాయి. జీవీ ప్రకాష్ కుమార్ పాటల్లో ఇదిదా సర్ప్రైజ్ ఆకట్టుకుంటుంది. మిగతా పాటలు పర్వాలేదు. నేపథ్య సంగీతం హుషారుగా సాగింది. సాయి శ్రీరామ్ ఛాయాగ్రహణం కలర్ ఫుల్ గా సాగింది. సినిమాలో నిర్మాణ విలువలకు ఢోకా లేదు. రిచ్ గా తెరకెక్కింది. దర్శకుడు వెంకీ కుడుముల గత చిత్రాలతో పోలిస్తే కథ మీద ఫోకస్ తగ్గించినట్లు అనిపిస్తుంది. కామెడీ మాత్రం బాగానే డీల్ చేశాడు. తన వన్ లైనర్స్ ఆకట్టుకుంటాయి. కథలో బలం ఉంటే 'ఛలో'.. 'భీష్మ' చిత్రాలకు దీటుగా 'రాబిన్ హుడ్' నిలిచేది. రచయితగా.. దర్శకుడిగా వెంకీకి ఓ మోస్తరు మార్కులు పడతాయి.

# ఎర్ర కోకలో జిల్లనిపించిన ఎల్లీ



ఎల్లి అవ్రామ్ పరిచయం అవసరం లేదు. సోషల్ మీడియాల్లో నిరంతరం వేడెక్కించడం ఈ అమ్మడి హ్యాబిట్. అందమైన బికినీలు మోనోకినీల్లో ట్రీటిచ్చే ఎల్లీ ఈసారి పద్ధతిగా చీరకట్టులో కనిపించింది. ఎల్లీ రెడ్ హాలి శారీలో ముగ్ధమనోహరిని తలపిస్తోంది. ది చెర్రీ ఆన్ ది కేక్ లాగా అనిపించింది అంటూ ఎల్లీ ఈ ఫోటోషూట్ కి ట్యాగ్ ని ఇచ్చింది. అలాగే మరాఠీ ఇండస్ట్రీలో తన తొలి అవార్డును అందుకున్న సందర్భంగా ఈ భామ ఉబ్బితబ్బిబ్బయింది.నేను 12 సంవత్సరాల క్రితం బాలీవుడ్ డ్రీమ్‌తో ముంబైకి వెళ్లినప్పుడు, ఒక రోజు నేను మరాఠీ సినిమాలో కూడా నటిస్తానని, మరాఠీలో మాట్లాడతానని, డబ్బింగ్ చెబుతానని, తర్వాత దానికి గుర్తింపు లభిస్తుందని నాకు తెలియదు. చాలా కృతజ్ఞతగా ఉన్నాను అని ఎల్లీ చెప్పింది. ధన్యవాదాలు ముంబై మేరీ జాన్! అని కూడా అభిమానం చాటుకుంది. మరాఠీలో డెబ్యూ నటిగా రేడియో సిటీ ముంబై ఐకానిక్ అవార్డుకు ఎంపికైనందున కృతజ్ఞతతో ఎల్లీ ఇలా తన ఆనందం వ్యక్తం చేసింది.చెర్రీ అంటే ఆనందం .. నేను ఆ చిన్న చిరునవ్వును చూసినప్పుడు వావ్ అనిపిస్తుంది..చాలా అందంగా ఉంది పారో! అంటూ ఒక అభిమాని ఎల్లీపై ప్రేమను కురిపించాడు. తాజా లుక్ పై వ్యాఖ్యానిస్తూ.. ఎల్లీ చంపుతోంది.. మరిగిస్తోంది! అంటూ ఒక అభిమాని ఒకరు దీనిపై వ్యాఖ్యానించారు. మరికొందరు కామెంట్స్ విభాగంలో ఫైర్- హార్ట్ ఎమోజీలను షేర్ చేసారు. ప్రస్తుతం ఈ ఫోటోలు వేగంగా యువతరంలో షేర్ అవుతున్నాయి.కిస్ కిస్కో ప్యార్ కరూన్, గణపత్, గుడ్ బై, మలంగ్, కోయి జానే నా.. లాంటి చిత్రాల్లో నటించింది ఎల్లీ అవ్‌రామ్. ఆమె సల్మాన్ ఖాన్ వివాదాస్పద రియాలిటీ షో బిగ్ బాస్ 13లో కూడా పాల్గొంది. గత సంవత్సరం, ఎల్లి అవ్రామ్ హాటర్‌ఫ్లైకి ఇచ్చిన ఇంటర్వ్యూలో తన కన్యత్వానికి సంబంధించిన విషయాలను మాట్లాడి, సినీఇండస్ట్రీలో తన అనుభవాలను గురించి ఓపెనైంది. పరిశ్రమలోని ఒక వ్యక్తిని కలిసినప్పుడు.. అతడు తన కన్యత్వం గురించి నిర్మొహమాటంగా అడిగిన సంఘటన గురించి ఎల్లీ వెల్లడించింది.ఎల్లీ విదేశీ వనిత కాబట్టి తనతో పడక సుఖం పంచుకోవడం సులభం! అని అతడు భావించాడని కూడా చెప్పింది. ఈ వ్యాఖ్యలతో తాను ఎంతగా అవమానానికి గురైందో తెలిపింది. పరిశ్రమలో తన దశాబ్దపు కెరీర్‌లో తాను ఎదుర్కొన్న చాలా విషయాలను ఎల్లీ బహిరంగంగా బయటపెట్టింది.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM